TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 170 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, మే 21, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

- అధ్యక్షుడితో పాటు విదేశాంగమంత్రి కూడా మృతి
- హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్లు ధృవీకరణ
- అజర్‌బైజాన్ లో ప్రతికూల వాతావరణంతో కూలిన ఛాపర్
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..ఇరాన్ ప్రజలకు సానుభూతి



2

# దేశవ్యాప్తంగా ఐదో దశ పోలింగ్



పలు ప్రాంతాల్లో ఓటేసిన ప్రముఖులు

అమేథీలో స్మృతి, లక్నోలో రాజ్‌నాథ్, మాయావతిలో ఓటు

ముంబైలో ఓటేసిని అక్షయ్ కుమార్, జాన్వీ

**న్యూఢిల్లీ,మే20(పీపుల్స్ మోటివేషన్):**

దేశ వ్యాప్తంగా 5వ దశ లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ సోమవారం ఉదయం ప్రారంభమయ్యింది. ఆరు రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 49 నియోజకవర్గాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలువురు సినీ రాజకీయ ప్రముఖులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రస్తుత బీజేపీ సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీ అమేథీ లోక్‌సభ స్థానం నుంచి మరోసారి లోక్ సభ స్థానానికి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె అమేథీలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'ఈరోజు తన గ్రామం గౌరీగంజ్‌లో వికసిత్ భారత్ సంకల్పంతో తన ఓటు వేయడం జరిగిందన్నారు. ఇది తన అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి.. దేశ భవిష్యత్తుకు బాధ్యతగా ఓటు వేయమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉత్తరప్రదేశ్ లో కూడా పలు స్థానాలకు పోలింగ్ పక్రియ ప్రారంభమైంది. మాజీ సిఎం, బిఎస్పి అధినేత్రి మాయావతి లక్నోలోని పోలింగ్ స్టేషన్‌లో ఓటు వేశారు. అనంతరం సిరా వేలును చూపి అందరినీ ఓటు వేయమని సందేశం (మిగతా 2వ పేజీలో..)

## కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

**జూన్ 3 వరకు పొడిగించిన ప్రత్యేక కోర్టు**



**న్యూఢిల్లీ,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3 వరకు కోర్టు పొడిగించింది. సోమవారంతో కస్టడీ ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు మధ్యాహ్నం 2 గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించింది. అయితే కవితను కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈడీ, సీబీఐ అధికారులు హాజరుపరిచారు. సీబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ రిమాండ్ జూన్3 వరకు కోర్టు పొడిగించింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జ్ షీట్‌పై విచారణ కొనసాగుతోంది. తాజా ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై కోర్టు విచారణ జరుపుతుంది. తాజా ఛార్జ్ షీట్‌లో కొన్ని అంశాలపై సీబీఐ అధికారులను జడ్జి కావేరి బవేజా వివరణ అడిగారు. 15 నిమిషాలు కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. కాగా.. మార్చి 26 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో కవిత ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ నేటితో రిమాండ్ ముగుస్తోండటంతో కవితను ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు. కవిత బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు చాలా ప్రయత్నించారు. ఇప్పటికే కోర్టు పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ చేసిన విషయం తెలిసిందే.

## ఒడిషాలో మోడీ విస్తృత ప్రచారం

- పూరీలో 2కిలోమీటర్ల రోడ్ షో
- పూరి జగన్నాథ ఆలయంలో పూజలు
- భాండాగారం తాళం చెవులు మాయంపై ఘాటు విమర్శలు





**పూరి,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ప్రధాని మోదీ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం ఒడిశాలో పర్యటించిన ఆయన.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీ జగన్నాథ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బీజేడీ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ పాలనలో దేవాలయానికి కూడా రక్షణలేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో జగన్నాథుడి ఆలయం సురక్షితంగా లేదు. గత ఆరేళ్ల నుంచి రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదు' అని మోదీ విమర్శించారు. కొద్దిరోజుల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయంపై స్పందించిన సంగతి తెలిసిందే. 'కొన్నాళ్లుగా కోట్లాదిమంది పూరీ జగన్నాథ్ స్వామి భక్తులు రత్నభాండాగారం గురించే ఆలోచిస్తున్నారు. ఈ భాండాగారం తాళం చెవుల మిస్టరీని బయటపెట్టాలని కోరుకొంటున్నారు. నవీన్ పట్నాయక్ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి నమ్మకాలు, విశ్వాసాలతో ఆడుకుంటున్నారు. నకిలీ తాళాలు ఎవరు తయారుచేశారని ప్రశ్నించారు. ఆ భాండాగారంలో అప్పటి రాజులు, భక్తులు దేవతా మూర్తులకు కానుకగా

(మిగతా 2వ పేజీలో..)

## బెంగళూరు శివారులో రేవ్ పార్టీ


- మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు గుర్తింపు
- పార్టీలో పాల్గొన్న ప్రముఖులు, టీవి,సినీ నటులు
- వందమందికి పైగా అరెస్ట్..పలు ఖరీదైన కార్లు స్వాధీనం
- మంత్రి కాకాణి గోవర్ధన్ స్టిక్కర్ లభ్యం
- రేవ్ పార్టీలో పాల్గొనలేదని నటి హేమ వివరణ

2



## ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- తొలిదశలో అత్యంత పేదలకు అవకాశం
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు
- అన్యాయంగా కార్డు ఉన్నవారు సరెండర్ చేయాలి
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి



5



## ముందస్తు వ్యూహం ప్రకారమే దాడులు

- రాజకీయనాయకుల ప్రోద్బలంతో పోలీసుల ప్రేక్షకపాత్ర
- మూడు జిల్లాల్లో దాదాపు 33 హింసాత్మక ఘటనలు
- 33 కేసుల్లో ఎఫ్ఐఆర్ ప్రకారం 1,370 మంది నిందితులు
- ఎపి ఎన్నికల హింసపై సిట్ నివేదిక
- డిజిపి గుప్తాకు అందచేసిన సిట్ చీఫ్ బ్రిజ్‌లాల్

6

## పండుకునే పరుపుల్లో నోట్ల కట్టలు

- ఐటి దాడుల్లో ఆగ్రావ్యాపారి ఇంట్లో పట్టివేత

**ఆగ్రా,మే20(పీపుల్స్ మోటివేషన్):**

పేదవాడు డబ్బు సంపాదించటం కోసం రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడుతుంటే, ఉన్నోడు మాత్రం డబ్బును ఎక్కడ దాచాలో కూడా తేలిక సతమతం అవుతున్నాడు.మామూలుగా డబ్బును ఇంట్లో బీరువాలో దాచుకుంటాం, మరీ ఎక్కువ ఉంటే బ్యాంక్లో డిపాజిట్ చేస్తాం. కానీ, ఇంట్లో మంచం మీద పరుపులా పరచడం ఎప్పుడైనా చూశారా. ఆగ్రాలో ఐటీ అధికారులు జరిపిన సోదాల్లో చోటు చేసుకున్న ఘటన చూస్తే అవాక్కవుతారు. ఆగ్రాలోని ఓ షూ వ్యాపారి ఇంట్లో ఐటీ అధికారులు జరిపిన సోదాల్లో కట్టల కొద్దీ డబ్బు బయటపడింది. ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా 60కోట్ల రూపాయల డబ్బు మంచం మీద పరుపులా పరిచి ఉండటం చూసి అధికారులు సైతం అవాక్కయ్యారు. కట్టలు కట్టలుగా బయటపడ్డ డబ్బును అధికారులు సీజ్ చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# దేశవ్యాప్తంగా ఐదో దశ పోలింగ్



(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. ముంబై నార్త్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పీయూష్ గోయల్ బరిలో నిలిచారు. ఈ సందర్భంగా ఆయన తన ఓటు హక్కును వినియోగించుకుని ముంబై ప్రజలు దేశానికి మంచి భవిష్యత్తు కోసం ఓటు వేస్తున్నారని తెలిపారు. కేంద్ర మంత్రి పీయుష్ గోయల్ కుటుంబ సమేతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. ఓటు వేసిన తర్వాత సిరా వేసిన వేలిని కూడా చూపించారు. ఉత్తరప్రదేశ్లో కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలబడి ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఐదవ దశ పోలింగ్ సందర్భంగా నటి సన్యా మల్హోత్రా ముంబైలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈమెతో పాటు పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ కూడా ముంబైలో ఓటు వేశారు. అలాగే బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ కూడా తన ఓటు హక్కును ముంబై నగరంలో వినియోగించు కున్నారు. పౌరసత్వం వచ్చిన తరువాత తాను వేసిన తొలిఓటుగా పేర్కొన్నారు. నటి జాన్వీ తదితరులు కూడా ఓటేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలవరంతోనే సమస్యలు తీరుతాయి

**సీమ నీటి అవసరాలను గుర్తించాలి**

**కడప,మే20(పీపుల్స్ మోటివేషన్):**

రాయలసీమవాసుల ఉద్యమ ఫలితంగానే పోలవరం ప్రాజెక్టు వచ్చిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అన్నారు. అందువల్ల రాయలసీమలోని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయి నీటి వాటా పొందే వరకు నిరంతర పోరాటాన్ని చేయాలన్నారు. రాయలసీమకు సాగునీటిపై చట్టబద్ధ హక్కు కల్పించాలని, సీమ ప్రాజెక్టులను నిర్మించాలని ఉద్యమాన్ని తీవ్రతరం చేసినప్పుడు ఏవో ఒక ప్రాజెక్టును ప్రారంభించడం ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందన్నారు. కొత్తగా ఏర్పడే ప్రభుత్వం పోలవరంపై ముందు శ్రద్ధ పెట్టాలని అన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం కూడా అలాంటిదేనన్నారు. ఈ పథకం ద్వారా రాయలసీమ శాశ్వతంగా సస్యశ్యామలం అవుతుందని పేర్కొనడం అవాస్తమన్నారు. రాయలసీమ సాగునీటి సాధన ఉద్యమ ప్రభావాన్ని నీరుగార్చేందుకే జగన్ ప్రభుత్వం తాత్కాలిక పథకాలను హడావుడిగా ప్రారంభించింని విమర్శించారు. తెలుగుగంగ, ఎస్సార్బీసీ, కేసీ కెనాల్, కుందూ, ఆయకట్టు పరిరక్షణకు హామీ దక్కాల్సి ఉందన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా అనంతపురం జిల్లాలోని 1.18 లక్షల ఎకరాలు, జిల్లాలోని 80 వేల ఎకరాలు, హెచ్చెల్సీ కింద 2.95 లక్షల ఎకరాలకు, కేసీ కెనాల్ కింద 2.65 లక్షల ఎకరాలకు నీరందుతుందా అని ప్రశ్నించారు. గోదావరికి, కృష్ణా జలాలను మళ్లించే దుమ్ముగూడెం ప్రాజెక్టు గురించి ఎవరూ ప్రశ్నించడం లేదని విమర్శించారు.

## మిర్చి రైతులకు స్టోరేజీలను ఇవ్వాలి

**ఇష్టారాజ్యంగా అద్దెలు పెంచడం తగదు**

**గుంటూరు,మే20(పీపుల్స్ మోటివేషన్):**

మిర్చి రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ చేపట్టాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ధర తగ్గిపోతుందని శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకుందామంటే వాటి యజమానులు కూడా ఇష్టారాజ్యంగా అద్దెలు పెంచారని జిల్లా రైతు సంఘం నాయకులు విమర్శించారు. అక్రమంగా వసూళ్లు చేస్తున్నా అధికారులు, పాలకవర్గం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధిక కమీషన్, మచ్చుల పేరుతో మిర్చియార్డులో అధిక వసూళ్ల దోపిడీని అరికట్టాలని అన్నారు. ఇప్పటినుంచే చర్యలు తీసుకుని వచ్చే మార్కెట్ నాటికి పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నారు. కోల్డ్‌స్టోరేజ్‌లో సన్న, చిన్నకారు రైతులకు రుణ సౌకర్యం కల్పించాలని, మార్క్‌ఫెడ్‌కు వేయి కోట్లు కేటాయించి కొనుగోళ్లు ప్రారంభించాలని అన్నారు. అలాగే కల్తీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు రూ.50 వేలు పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు, దళారులు, మిల్లర్లు కుమ్మక్కై రైతుల పుట్టి ముంచేశారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్క నెల్లూరులోనే రూ.3 వేల కోట్లు దోచుకున్నారని సోమిరెడ్డి అన్నారు. ఈ స్కామ్‌పై సీఐడీ కాదు సీబీఐ లేదా జ్యూడిషియల్ ఎంక్వయిరీ జరిపితేనే నిజాలు నిగ్గు తేలుతాయని సోమిరెడ్డి తెలిపారు. ఇదిలావుంటే మిల్లర్లు మాయచేసి రైతులను నిలువునా ముంచుతు న్నారని కృష్ణా జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పట్టపు నాని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లుల యజమానులు బయటి జిల్లాల నుంచి లారీలకొద్దీ ధాన్యాన్ని తెచ్చి నకిలీ రైతుల పేర్లతో బియ్యం చూపుతున్నారని, బిల్లులు చేసుకుంటున్నారన్నారు. ఒక మిల్లుకు రెండు కోట్ల రూపాయల మేర బ్యాంకు గ్యారెంటీ ఉంటే స్థానిక రైతులకు కోటి రూపాయల బిల్లులు చేసి, మిగిలినవి తమకు నచ్చిన రైతుల పేర్లతో చేసుకుంటున్నారని, ఈ అంశంపై రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మిల్లర్లు చేస్తున్న మోసం కారణంగా మూడు నెలలకు కూడా రైతులకు బిల్లులు అందట్లేదని, పెట్టుబడికి అధిక వడ్డీలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఈ తరహా మోసాలపై టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటుచేసి విచారణ చేయించాలని కోరారు.

# బెంగళూరు శివారులో రేవ్ పార్టీ

- మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు గుర్తింపు
- పార్టీలో పాల్గొన్న ప్రముఖులు, టీవి,సినీ నటులు
- వందమందికి పైగా అరెస్ట్..పలు ఖరీదైన కార్లు స్వాధీనం
- మంత్రి కాకాణి గోవర్ధన్ స్టిక్కర్ లభ్యం
- రేవ్ పార్టీలో పాల్గొనలేదని నటి హేమ వివరణ

**బెంగళూరు,మే20(పీపుల్స్ మోటివేషన్):**

బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టుబడ్డారు. ఓ వ్యాపారవేత్తకు చెందిన ఫామ్ హౌస్‌లో బర్త్ డే పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడి చేశారు. దాదాపు 100 మందికి పైగా పార్టీకి హాజరయ్యారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే పార్టీకి వచ్చిన ఓ కారులో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సంబంధించిన స్టిక్కర్ దొరికింది. పార్టీలో పలు రకాల డ్రగ్స్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫామ్ హౌస్ పరిసరాల్లో జాగ్వార్, బెంజ్ సహా ఖరీదైన 15 ఖరీదైన కార్లను జప్తు చేశారు. ఐదుగురిని అరెస్టు చేసిన ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ రేవ్ పార్టీలో లిక్కర్ తో పాటుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా లభ్యం అయ్యాయి. జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినది తేల్చారు. ఈ పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. టీవీ నటులు సహా, మోడల్స్, పలువురు వ్యాపార, రాజకీయ వారసులు కూడా రేవ్ పార్టీలో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు. సీసీబీ సోదాల్లో ఎండీఎంఏ సహా పలు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. జాగ్వార్ లాంటి ఖరీదైన కార్లతో పాటు మొత్తం ఐదుగురిని సీసీబీ అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలుగు సినీనటి హేమ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆమె ప్రత్యేక వీడియో విడుదల చేశారు. 'నేను ఎక్కడకు వెళ్లలేదు. హైదరాబాద్‌లోనే ఉన్నాను. ఇక్కడ ఫామ్‌హౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నాను. నాపై వస్తోన్న వార్తలను నమ్మకండి. అవి ఫేక్ న్యూస్. అక్కడ ఎవరు ఉన్నారో నాకు తెలియదు. దయచేసి మీడియాలో నాపై వచ్చే వార్తలను నమ్మకండి' అని విజ్ఞప్తి చేశారు.

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం

**అధ్యక్షుడితో పాటు విదేశాంగమంత్రి కూడా మృతి**
**హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్లు ధృవీకరణ**
**అజర్‌బైజాన్ లో ప్రతికూల వాతావారణంతో కూలిన ఛాపర్**
**ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి..ఇరాన్ ప్రజలకు సానుభూతి**

**టెహ్రాన్,మే20(పీపుల్స్ మోటివేషన్) :**

హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక మీడియా ధృవీకరించింది. అధ్యక్షుడితో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి కూడా ఈ ఘటనలో చనిపోయారు. ఓ ఆనకట్ట ప్రారంభానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో.. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ అదుపు తప్పి, తూర్పు అజర్‌బైజాన్ సరిహద్దుల్లోని జోల్ఫా ప్రాంతంలో కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ మొత్తం కాలిపోవడంతో.. అందులో ఉన్న వ్యక్తులందరూ ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం అక్కడ ఇతర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం అజర్‌బైజాన్ సమీపంలో ఇరుదేశాలు సంయుక్తంగా నిర్మించిన ఓ ఆనకట్ట ప్రారంభోత్సవానికి ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ వెళ్లారు. ఆ కార్యక్రమం ముగించుకొని అధ్యక్షుడు హెలికాప్టర్‌లో తబ్రిజ్ నగరానికి తిరుగు పయనమయ్యారు. అయితే.. భారీ పొగమంచు మధ్య పర్వతప్రాంతాలను దాటుతున్న సమయంలో హెలికాప్టర్ అదుపు తప్పి, జోల్ఫా ప్రాంతంలో నేలను బలంగా తాకింది. దీంతో.. హెలికాప్టర్‌లో మంటలు చెలరేగి, పూర్తిగా దగ్ధమైంది. హెలికాప్టర్ గల్లంతైన విషయం తెలియగానే.. అధికారులు అప్రమత్తమై దాని ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ప్రతికూల వాతావరణ నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మానవరహిత విమానాల ద్వారా ప్రమాద స్థలాన్ని గుర్తించి.. సోమవారం ఉదయం రెస్క్యూ బందాలు అక్కడికి చేరుకున్నాయి. ఇబ్రహీం రైసీ మృతితో ఇరాన్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ సుప్రీం అయతుల్లా ఖమేనీకి ఇబ్రహీం రైసీ అత్యంత సన్నిహితుడు. 2021 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. అయితే.. తన ప్రత్యర్థుల్ని పక్కకు తప్పించి, ఆయన తక్కువ ఓటింగ్‌తో ఈ ఎన్నికల్లో గెలుపొందడం.. అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ఖమేనీకి వారసుడిగా గుర్తింపు పొందిన ఇబ్రహీం.. 1988లో ఖైదీలను సామూహికంగా ఉరితీసినందుకు ఆంక్షల్ని ఎదుర్కొంటున్నారు. తాను అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పటి నుంచి ఇరాన్‌లో ఇస్లామిక్ చట్టాలను కఠినతరం చేయాలని ఆదేశించారు. తన హయాంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారుస్తానని పదేపదే చెప్పేవారు. హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ఇబ్రహీం రైసీ మృతి విచారకరం. రైసీ మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. ఇరాన్-భారతదేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం రైసీ చేసిన కృషిని మరవలేం. రైసీ కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలకు సంతాపం తెలియజేస్తున్నా. ఈ కష్ట సమయంలో ఇరాన్‌కు భారతదేశం అండగా నిలుస్తోంది అని' ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి హెచ్ అమీర్ మృతి తనను తీవ్రంగా కలచి వేసింది. ఆ ఇద్దరు నేతలతో పలు సమావేశాల్లో పాల్గొన్నా. ఈ జనవరిలో ఓ సమావేశంలో కలిశాం. ఇద్దరు నేతల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం. ఈ కఠిన సమయంలో ఇరాన్ ప్రజలకు అండగా నిలబడతాం అని' విదేశాంగ మంత్రి జై శంకర్ ట్వీట్ చేశారు.

## ఇండియా కూటమి విచ్ఛిన్నానికి కౌంటం డౌన్

**బెంగాల్ ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు**

**కోల్‌కతా,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

ఇండియా కూటమి విచ్ఛిన్నానికి కౌంట్‌డౌన్ మొదలైందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీపేర్కొన్నారు. అయిదో విడత పోలింగ్ అనంతరం ఆ కూటమి ఓటమి ఖాయమైందన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లోని ఝూడ్‌గ్రామ్‌లో నిర్వహించిన ప్రచార సభలో మోదీ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, టీఎంసీలు మునుగుతోన్న పడవలని ఎద్దేవా చేశారు. ప్రపంచ దేశాలు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సమయంలో.. కుంభకోణాల రికార్డులు సృష్టించడంలో కాంగ్రెస్ నిమగ్నమైందని విమర్శించారు. హస్తం పార్టీ మతతత్వ రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించిన మోదీ.. ఓటుబ్యాంకు వర్గాల కోసం ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను లాక్కోవాలని చూస్తోందన్నారు. జూన్ 4న ఎన్నికల ఫలితాల అనంతరం ప్రతిపక్ష కూటమి తన ఉనికి కోల్పోతుందని చెప్పారు. జల్‌పాయిగుడీలోని రామకృష్ణ మిషన్ ఆశ్రమంపై జరిగిన దాడిని ఖండిస్తూ.. టీఎంసీ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. సీఎం మమతా బెనర్జీ స్వయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అనంతరం మోదీ తమ్లుక్‌లో ప్రచార సభకు వెళ్లాల్సింది. కానీ, ప్రతికూల వాతావరణంతో హెలికాప్టర్ ల్యాండింగ్‌లో సమస్య కారణంగా ఝూడ్‌గ్రామ్ నుంచే వర్చువల్‌గా ప్రసంగించారు.

## దోచుకోవడం తప్ప రాష్ట్రానికి చేసిందేమిటి

**ప్రజలు ఓటుతో జగన్‌కు బుద్ధి చెప్పారు**
**మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు**

**విశాఖపట్టణం,మే20(పీపుల్స్ మోటివేషన్):**

జగన్‌కి తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయ్యకత్వ లక్షణాలు బోధించలేదని మాజీమంత్రి అయ్యన్న పాత్రుడు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అందుకే 14 నెలలు జగన్‌ని జైల్లో పెట్టారన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృశ్రుద్ధి తిరోమనంలో సాగుతోందన్నారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడుతూ ఎపిని ముందుకు తీసుకుని పోగా, దానిని వెనక్కి నెట్టే యత్నాల్లో జగన్ ఉన్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న దశలో జగన్‌కి ఏమైనా అభిమానం ఉంటే తగిన విధంగా మరింతగా ముందుకు వెళ్లేలా చేసేవారని అన్నారు. కానీ ఎపిని మరింత దోచుకుని రాష్ట్రాన్న భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అందుకే ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి విజయం సాధించబోతోందని అన్నారు. జగన్ అవినీతితో ప్రజలు విసుగు చెంది కూటమికి ఓటేశారని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. వాటిని విస్మరించి జగన్ పోలవరం సహా అన్నింటిని వెనక్కి మళ్లించే యత్నాలతో ఎపిని అధోగతి పాలు చేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అన్ని ధరలు పెంచి ప్రజల నడ్డివిరిచింని అయ్యన్న మండిపడ్డారు. ఎన్నికల్లో హింసద్వారా లబ్ది పొందాలని చూసిందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.16,611కోట్ల భారం మోపారని తెలిపారు. ఏం అభివృద్ధిచేశారో వైసీపీ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. బూటకపు హామీలతో అధికారం చేపట్టారని, తర్వాత వాటిని గాలికి వదలి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు.

## జగన్‌కు ఓటుతో బుద్ధి చెప్పిన ప్రజలు

**ఎన్‌డిఏ అధికారంలోకి రావడం ఖాయం**
**ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు**

**శ్రీకాకుళం,మే20(పీపుల్స్ మోటివేషన్):**



టీడీపీ గెలుపే లక్ష్యంగా క్షేత్ర స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేసారని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల పెరిగిన ధరలతో సామాన్యుడి జీవనం అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు. అందుకే ప్రజలంతా ఎన్‌డి కూటమికి మద్దతు తెలిపారాని అన్నారు జూన్ 4న ఫలితాలతో జగన్ ఇంటికి వెళ్లడం ఖాయమని అన్నారు. అన్నక్యాంటీన్, నిరుద్యోగ భృతి, ఎస్సీ, బీసీ, ఇతర కార్పొరేషన్లు ద్వారా పథకాలు, విదేశీ చదువులకు ఇచ్చే ప్రోత్సాహకాలు నిలిపివేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేలా ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదన్నారు. హామీలు గుప్పించడం, మభ్యపెట్టడం, ప్రజలు నెత్తిన భారం వేయడం ఐదేళ్లుగా అలవాటుగా మారిందన్నారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని దీమా వ్యక్తంచేశారు. వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. వైసీపీ పాలనలో ఊరికో ఉన్మాది తయారయ్యారని.. ప్రభుత్వ ఉదాసీన వైఖరితోనే కిరాతకులు పెట్రేగారని అన్నారు. ఆడబిడ్డకు కష్టమొస్తే గన్ కంటే ముందు వస్తానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్న మృగాళ్లను గన్‌తో కాల్చేందుకు జగన్ ఎందుకు రాలేదని అన్నారు. ఇళ్లలోకి చొరబడి మహిళలను ఎత్తు కెళ్లి అత్యాచారాలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదని మండిపడ్డారు. మహిళలను వేధించిన కేసుల్లో పలువురు వైసీపీ నేతలే ఉన్నారని వెల్లడించారు. ఇవన్నీ గమనించి ప్రజలు కూటమికి ఓటేశారని అన్నారు.

# ఇసుక అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవు









- **ఇసుక రీచ్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను పాటించకుండా ఇసుకను అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. సోమవారం సి.బెలగల్ మండలంలోని కె.సింగవరం, ఈర్లదిన్నె, ముడుమాల, పల్దొడ్డి గ్రామాలలోని ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ తవ్వకాలను ఎప్పటికప్పుడు అడ్డుకునేందుకు ఇసుక రీచ్ లలో సిసి కెమరాలను ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా పోలీసు, రెవెన్యూ సిబ్బంది సమన్వయం చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అక్రమ ఇసుక తవ్వకాలు జరపకూడదని అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలను కూడా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పల్దొడ్డి గ్రామంలోని తుంగభద్ర నది తీరంలోని ఇసుక రీచ్ లో మోటర్లు ఉండటం గమనించిన జిల్లా కలెక్టర్ వాల్ట యాక్ట్ చట్ట ప్రకారం మోటర్ల ద్వారా నీటిని తొలగించడం చట్ట విరుద్ధం అని వెంటనే సదరు మోటర్లను తొలగించాలని కలెక్టర్ సి.బెళగల్ తహశీల్దార్ ను అదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, మైనింగ్ డిడి రాజశేఖర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, విజిలెన్స్, భూగర్భ జలశాఖ అధికారి, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామాలలో ఎలాంటి అల్లర్లు సృష్టించొద్దు

**సీఐ మురళీమోహన్**





**పత్తికొండ, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజలు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకూడదని పత్తికొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్ అన్నారు కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం పత్తికొండ మండల పరిధిలోని చందోలి గ్రామంలో గ్రామ ప్రజలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ మమేకమై మే 13 వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఓట్లు లెక్కింపు కాలేనందన గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా ఎవరి పని వారు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా అనవసరమైన అల్లర్లకు సృష్టించి గొడవలకు దారి తీస్తే వారిపై చట్టపరమైన కేసులు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలు పోలిసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీదే మరోసారి అధికారం

- **వైసిపి సీనియర్ నాయకులు తెర్నేకల్ గాలిన్న**

**దేవనకొండ, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**



రాష్ట్రంలో మరోసారి వైసిపిదే అధికారం అని తెర్నేకల్ గాలి న్న అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్ల పాలనలో సీఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం అభివృద్ధి మరోసారి వైసీపీని గెలిపిస్తుంది అన్నారు. గత ఎన్నికల కంటే ఒక్క సీట్ అయినా ఎక్కువ గెలుస్తుందని జోస్యం చెప్పారు. అలాగే సీఎం జగన్మోహన్ రెడ్డి విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేస్తారు అన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమం చేసిన కృతజ్ఞతగా పెద్ద ఎత్తున గ్రామీణ ప్రజలు వైసీపీకి ఓటు వేశారని జగన్ ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలని లక్ష్యంతో ఓటేశారన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుసినేని విరుపాక్షి భారీ మెజార్టీతో గెలుస్తారు అన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**పత్తికొండ, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

పత్తికొండమండల పరిధిలోని మదనంతపురం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కేకు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు అనంతరం అన్నదానం కార్యక్రమం చేశారు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను ఆ గ్రామములో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అధ్యక్షుడు జి,రామచంద్ర, హరీష్ మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను ఎన్నో మరెన్నో జరుపుకోవాలని ఆయన, కుటుంబ సభ్యులు ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని వారు కోరుకున్నారు. సినీ ఇండస్ట్రీలో మకుటం లేని మహారాజుని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో రామచంద్ర రోజా హరీష్, నరేంద్ర, యువరాజు, రాజు భాస్కర్, మహేంద్ర, సూరి, హరి, మనోహర్ నాయుడు, లింగమయ్య, సుధాకర్, ఎ రాజశేఖర్, దశరత్, లక్షణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం అనురాగాలకు ప్రతీక

**బేతంచర్ల, మే20 (పీపుల్స్ మోటివేషన్):-**

స్థానిక మండల కేంద్రమైన బేతంచెర్ల పట్టణంలోని పూర్వపు శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సహాల హరివిల్లు లా జరిగింది. సోమవారం పూర్వ విద్యార్థులైన 1999-20000 సంవత్సరం చదివిన పూర్వ విద్యార్థులు సమ్మేళనంలో పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ అనురాగాలకు ప్రత్యేకంగా నిలిచారు. గురువులకి సన్మానానంతారం విద్యార్థులు ఒక్కొక్కరూగా మాట్లాడుతూ తమ చిన్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. ఆదినారాయణ,వెంకట రెడ్డి, హనీఫ్, సురేంద్రనాథ్ రెడ్డి,విద్యార్థులు సుమన్, సయ్యద్, సంజీవ, నాగ మధు, బాల వెంకట రమణ,దాదా వలి, ఖాజా,అనిల్, నాగలక్ష్మి,రాజేశ్వరి, సులోచన,సుభద్ర,గాయత్రి,నీలిమ,తదితరులు పాల్గొన్నారు.




## రుద్రవరంలోఉరుములు మెరుపులు భారీగాలులతో వర్షం బీభత్సం

- **నేలకొరిగిన భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు**

**రుద్రవరం, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల జిల్లా రుద్రవరం మండల కేంద్రమైన రుద్రవరంతోపాటు పలు గ్రామాలలో ఉరుములు మెరుపులు భారీ గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. సాయంత్రం మండల కేంద్రమైన రుద్రవరంలో ఉరుములు మెరుపులు భారీ గాలితో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో రహదారులతోపాటు కాలనీలో పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు భారీ వృక్షాలు నేల కులాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద స్తంభాలు నేల కులాయి. కార్యాలయం సమీపంలో ఉన్న గాలి మిషన్ వద్ద ఓ వృక్షము విద్యుత్ స్తంభము నేల పులి ఆటోపై పడడంతో ఆటో దెబ్బతింది. పక్కనే కాల్ మిషన్లో ఉన్న కొందరు భయంతో ఉరుములు మెరుపులు భారీ గాని వర్షాన్ని కూడా లెక్కచేయకుండా బయటికి పరుగులు తీశారు. గాలివాన బీభత్సం సృష్టించడంతో గ్రామంలో జరుగుతున్న వారపు సంత మార్కెట్లో వ్యాపారులు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భయంకరమైన ఉరుములు మెరుపులు భారీ గాలివానతో గ్రామస్తులు భయాందోళన గురయ్యారు. విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.







## సబ్సిడీ విత్తనాలు ఉచితంగా ఇవ్వాలి... సిపిఐ

- **ఆర్డీవో కార్యాలయంలో ఏవో నాగభూషణం కు వినతి పత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు**




**పత్తికొండ, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి సబ్సిడీ విత్తనాలను రైతులకు ఉచితంగా ఇవ్వాలని సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ప్రతినిధి బృందం ఆర్డీవో కార్యాలయంలో ఏవో నాగభూషణం కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్ సీజన్ లో అరకొర కురిసిన వర్షాలకు రైతులు వివిధ రకాల పంటలను సాగు చేశారని, అయితే సరైన వర్షాలు కురువకపోవడంతో రైతులు సాగు చేసిన పంటలన్నీ ఎండిపోయి, పంట పెట్టుబడి కూడా చేతికి రాక తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. గత ఏడాది రైతులు తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను పూర్తిగా మాఫీ చేయాలన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి అన్ని రకాల సబ్సిడీ విత్తనాలను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, కొత్తపల్లి పందికోన శాఖ కార్యదర్శులు గిడ్డయ్య గౌడ్, జోహారాపురం కాశీ, హనుమంతయ్య ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఏఐఎస్ఎఫ్ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షుడు గగన్ దీప్ సింగ్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి: సోమన్న



**కర్నూలు, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

ఏఐఎస్ఎఫ్ రాజస్థాన్ రాష్ట్ర అధ్యక్షుడు గగన్ దీప్ సింగ్ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కర్నూల్ అఖిల భారత యువజన సమైక్య జిల్లా అధ్యక్షుడు డి.సోమన్న సోమవారం డిమాండ్ చేశారు. తదనంతరం గగన్ దీప్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం రాజస్థాన్ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో జరిగిన విద్యార్థి సంఘాల ఎన్నికలలో క్రియాశీలకంగా పనిచేసే ప్రభుత్వ కళాశాల ఎన్నికల్లో అన్ని కళాశాలలో ఏఐఎస్ఎఫ్ జండా ఎగరవేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆ జిల్లాలో యువ కమ్యూనిస్టుగా మంచి పేరు తెచ్చుకున్న గగన్ దీప్ సింగ్ ను కొంతమంది గుర్తు తెలియని దుండగులు హత్య చేయడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గగన్ దీప్ సింగ్ మే 15వ తేదీన మరణించడం జరిగిందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆయన మృతి పై విచారణ జరిపి ఆధారాలు సేకరించి నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి సి .అశోక్, నవనీత్ ,సూరి, దుర్గన్న, మహబూబ్ బాషా ,షఫీ, వర్ధన్ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం



**మిడుతూరు, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామంలోనీ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిరుపయోగంగా మారిందని గ్రామ ప్రజలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చెత్తను సేకరించడానికి ఏర్పాటు చేసిన ట్రై సైకిల్, రిక్షాలు మూలన పడ్డాయి పేర్కొన్నారు. గ్రామ సచివాలయ అధికారులు వెంటనే ఈ సమస్యను పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టి వాటిని అందుబాటులోకి తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు.

# పెబ్బేరు పిజెపి కాలువలో గుర్తుతెలియని శవం లభ్యం




**పెబ్బేరు, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు పట్టణంలోగుర్తు తెలియని వ్యక్తి వనపర్తి రోడ్ లో గల పీజెపి కాలువ, డబుల్ బెడ్ రూం ల వద్ద కాలువలో పడి చనిపోయాడు ఎవరైనా గుర్తు పడితే సమాచారం ఇవ్వగలరని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి అదేవిధంగా వనపర్తి ఏరియా ఆసుపత్రికి పంపించి పోస్టుమార్టం నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.

# పెళ్లి రోజు శుభాకాంక్షలు






**వరంగల్, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

హనుమకొండ డిస్టిక్ గుండ్ల సింగారం విలేజ్ బాలాజీ బంజారా కాలనీ లో లావుడియా పల్లవి రాజు నాయక్ దంపతులను అభిమానులు బంధుమిత్రులు మహిళా సంఘాలు ఉద్యోగ సంఘాలు రాజకీయ నాయకులు అందరూ రాజు నాయక్ దంపతులను పెద్ద ఎత్తున ప్రజలు హాజరై పూల మాలలతో శాలవులతో సన్మానించడం జరిగింది మీ దంపతులు ఎల్లకాలం సుఖశాంతులతో నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని మనసారా కోరడం జరిగింది ఇందులో ముఖ్యులు రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ మరియు లావుడియా వనిత గోవర్ధన్ కళ్యాణ్ శ్రావణ్ అజ్మీరా సునీత వెంకటేష్ భూక్య మౌనిక మురళి వనిత రవినాథ్ ధనరాజునాథ్ ధరణి సునావత్ మానస రవి కుర్ర జాట్ మాల్ విమల ప్రమోద్ ప్రసాద్ భూక్య సునీత మోహన్ భూక్య రాధా రాజు బిల్డర్ భూక్య రజిత కిరణ్ కిషన్ చంద్రకళ రాజేశ్వరి బోడ బాలమణి రాజేందర్ రాజేశ్వరి విజయ్ ఝాన్సీ యాకుబ్ రజిత రవీందర్ మాలోత్ అరుణ రవీందర్ స్వర్ణ వినోద్ జాను తిరుపతి కమలా రమేష్ అనూష పాప రజిత రవి కమలా బాలు మనీ భారతి తేజ మాలతి తిరుపతి మాలోత్ రాజు పులి లక్ష్మణ్ పోరిక గోవర్ధన్ అర్జున్ రాథోడ్ చైతన్య రాథోడ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది విషెస్ తెలిపిన మీడియా మిత్రులకు సింగర్లకు సోదరీ సోదరీమణులకు శ్రేయోభిలాషులకు మాకు పెళ్లి రోజు శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఇలాగనే ఉండాలని మనసారా కోరుకుంటూ మీ అందరికీ మరోసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము మీ రాజు నాయక్ పల్లవి.

# ఇంటర్, ఎస్ఎస్ఈ సప్లిమెంటరీ పరీక్షల్లో పొరపాట్లకు తావివ్వొద్దు

- జిల్లా రెవెన్యూ అధికారి కె మధుసూదన్ రావు



**కర్నూలు, మే 20 (పీపుల్స్ మోటివేషన్):**

జిల్లాలో నిర్వహించె ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్, ఎస్.ఎస్.ఈ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఎగ్జామినేషన్స్ లలో ఏలాంటి పొరపాట్లు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారులు కె మధుసూదన్ రావు సంబంధిత అధికారులకు సూచించారు.సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ,%బూజ% అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామినేషన్స్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి కే మధుసూదన్ రావు సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో గతంలో జరిగిన ఎగ్జామినేషన్స్ మాదిరిగానే ఇప్పుడు కూడా ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈనెల 24వ తారీఖు నుండి నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఎగ్జామినేషన్స్ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు 35 సెంటర్లలో15981 మంది విద్యార్థులు రెండవ సంవత్సరానికి సంబంధించి 22 సెంటర్లలో6962 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు అని అన్నారు. జూన్ 01 నుండి నిర్వహించే%బూజ% ఎగ్జామినేషన్స్ కి సంబంధించి 5 సెంటర్లలో 930 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు అని అన్నారు. ఎగ్జామినేషన్స్ కు హాజరయ్యేటువంటి విద్యార్థులు అర్ధగంట ముందుగానే ఎగ్జామినేషన్స్ సెంటర్స్ కు చేరుకోవాలన్నారు.పరీక్షా కేంద్రాలలో సీటింగ్, లైటింగ్, త్రాగు నీరు, మరుగుదొడ్లు ఉండేలా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉదయం పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విదంగా ఆర్.టి.సి బుస్సు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. సమయం లో విద్యుత్ ఆంతరాయం కలగకుండా చూడాలని సంబందిత విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రశ్న పత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు రవాణా శాఖ అధికారులు అవసరమైన వాహనాల ఏర్పాట్లు చేయాలని, పరీక్షలు పూర్తి అయిన తరువాత సమాధాన పత్రాలను సీల్డ్ కవర్ లో పోస్టల్ శాఖ కు వెంటనే పంపించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల నందు ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి క్యాంపులో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్, ఏ.ఎన్.ఏం లను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ వారిని ఆదేశించారు. మున్సిపాలిటిలోను , పంచాయతీలలోను, పరీక్ష కేంద్రాల లో శానిటేషన్ మరియు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరీక్ష కేంద్రాల సమీపం లో వున్న జిరాక్స్ షాప్ లను మూసివేసెలా కార్మిక శాఖ వారు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల నందు అవసరమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ వారికి సూచించారు, సంబంధిత తహశీల్దార్లు పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని చూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి,ఆర్ఐఓ గురువయ్య శెట్టి,డీవీఈఓ జమీర్ పాష, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఫర్ స్కూల్స్ చంద్రకాంత్,డిస్టిక్ ఎగ్జామినేషన్స్ కమిటీ సభ్యులు పరమేశ్వర రెడ్డి, లాలెప్ప, ప్రభు,జిల్లా విద్యాశాఖ,వైద్య ఆరోగ్య శాఖ,మున్సిపల్ డిఈ రవికుమార్,ఆర్టిసి,తపాలా శాఖ వారు, కార్మిక శాఖ, పోలీస్ శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి పైన శిక్షణ కార్యక్రమం

- జిల్లా ఇన్చార్జి టీబి నియంత్రణ అధికారి డాక్టర్. వంశీకృష్ణ



**పెబ్బేరు, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య వైద్య సిబ్బందికి టిబి పైన శిక్షణ ఇస్తున్న జిల్లా ఇన్చార్జి టీబి నియంత్రణ అధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ టిబి స్ఫూటం కప్పులు, టిబి నోటిఫికేషన్ కేసులు తక్కువగా ఉన్నందున, మీయొక్క టార్గెట్ ఎప్పటికప్పుడు కంప్లీట్ చేయాలని వారికి తెలియజేసినారు.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ జోషి , భాసిత్ ఖాన్, హెల్త్ సూపర్ వైజర్ స్టాఫ్, హెల్త్ అసిస్టెంట్ లు, ఏఎన్ఎంలు, టిబి స్టాఫ్ పాల్గొన్నారు.

# సమాజ సేవా సమితి లీగల్ అడ్వైజర్గా జగన్

**విజయవాడ, మే 20 (పీపుల్స్ మోటివేషన్):-**



సమాజ సేవా సమితి రాష్ట్ర కమిటీ లీగల్ అడ్వైజర్ గా సుప్రీంకోర్టు న్యాయవాది %ఖ%. జగన్ గౌడ్ ను నియమించినట్లు సమాజ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు వాంద్రాసి పెంచలయ్య తెలిపారు విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో లీగల్ అడ్వైజర్ గా జగన్ గౌడ్ ని నియమించుకున్నారు ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని పేద ప్రజలకు న్యాయం చేసేందుకు సమాజ సేవా సమితి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుంది, ఆర్థిక స్తోమత లేని పేద ప్రజలకు న్యాయం చేసేందుకు సమాజ సేవా సమితి అన్ని జిల్లా కేంద్రాల్లో ఉచితంగా న్యాయ సలహాలు సూచనలు మరియు కేసులు వాదించేందుకు న్యాయవాదులను ఏర్పాటు చేసుకుంటుంది: ఆర్థిక స్తోమత లేని పేద ప్రజల కోసం ఉచిత న్యాయవాది కావాలంటే సమాజ సేవా సమితి 8099330033 సంప్రదించవచ్చునన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । మే । 21 । 2024
జనరల్ న్యూస్ 05

# కిర్గిజ్‌స్థాన్‌లోని విద్యార్థులను రప్పించండి

**ఎక్స్ వేదికగా హరీష్ రావు వినతి**

హైదరాబాద్,మే 20(పీపుల్స్ మోటివేషన్):

కిర్గిజ్‌స్థాన్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కోరారు. అక్కడి వారిని క్షేమంగా రప్పించాలని అన్నారు. కిర్గిజ్‌స్థాన్ దేశంలో భారత్, పాకిస్తానీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని అక్కడి స్థానికులు దాడులకు తెగబడుతున్నారు. రాజధాని బిష్కెక్‌లో గత రెండు రోజులుగా స్థానికులు, విదేశీ విద్యార్థులకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. అక్కడ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా చాలా మంది ఉన్నారు. తెలంగాణలోని విద్యార్థులు కూడా చదువుతున్నారు. అక్కడ ఉన్న పరిస్థితులపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఓ ట్వీట్ చేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లోని భారతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జగుతున్న హింసాత్మక సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. హింసలో పలువురు భారతీయ విద్యార్థులు గాయపడ్డారు. భారతీయ విద్యార్థులతోపాటు వివిధ దేశాల విద్యార్థులపై స్థానికులు దాడులు చేయడంతో పరిస్థితి దిగజారింది. కిర్గిజ్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రత కోసం వెంటనే పటిష్ఠ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయాన్ని, భారత ప్రభుత్వ అధికారులను గౌరవనీయులైన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ని, బిష్కెక్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని కోరుతున్నాను. ఈ సంక్షోభాన్ని గట్టెక్కడానికి, విద్యార్థుల భద్రతపై వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి దౌత్యపరంగా పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం





- ప్రైవేట్ రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం
- అబద్దాల ప్రచారంతో కాంగ్రెస్ గద్దెనెక్కింది
- ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మాప విమర్శలు
- గ్రాడ్యుయేట్లు ఈ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కెటిఆర్ విమర్శలు

భద్రాద్రి కొత్తగూడెం,మే20(పీపుల్స్ మోటివేషన్):

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఇచ్చిన ఉద్యోగాల విషయంలో సరిగా ప్రచారం చేసుకోలేక పోయామని అన్నారు. అలాగే అబద్దాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని అక్కసు వెళ్లగక్కారు. పట్టభద్ర ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెటిఆర్ ప్రచారం చేశారు. ఇత్తందు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టి, మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయినందుకు బాధలేదు. అధికారం శాశ్వతం కాదు. మార్పు అని ఓటేసిన పాపానికి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది..? ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుంది..? అనేది తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం. గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం. 2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఉద్యోగ నియమాకాలు జరిగాయో లెక్కలతో సహా మీ ముందు పెడుతాం. ఈ దేశంలో ఇంతకంటే గొప్పగా ఉపాధి కల్పన జరగలేదు. మీరేన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పండి అని అడిగితే కాంగ్రెస్, బీజేపీ నాయకుల వద్ద సమాధానం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పని చయలేదని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగింది. చదువుకున్న యువత ఈ వాదనకు ఆకర్షితులై మాకు దూరమయ్యారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోవాలని మనవి. మేం ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మేం ప్రచారం చేసుకోలేదు. అది మా తప్పు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం రాదు కాబట్టి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించాం. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాం. దాదాపు 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించాం. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ఉపాధి కల్పనకు ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. వైద్య విద్య చదవే అవకాశం దొరికింది. కొత్తగూడెంలో కూడా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే. 65 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైంది 3 మెడికల్ కాలేజీలు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాం. విద్యావ్యాప్తి, ఉపాధి కల్పనకు, ప్రయివేటు రంగంలో పెట్టుబడులకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని కేటీఆర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఓ విద్యావంతుడు పోటీ చేస్తున్నాడు.. కాంగ్రెస్ తరపున ఓ బ్లాక్ మెయిలర్ పోటీ చేస్తున్నాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ప్రజా జీవితంలోకి వచ్చిన విద్యావంతుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి. కాబట్టి ఓటేసే ముందు అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఓటేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు.ఇప్పుడు మనకు కావాల్సింది ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు.. ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతులు కాదు. మనకు కావాల్సింది ధిక్కారు స్వరాలు.. అధికార స్వరాలు కాదు. ఇవాళ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి మందబలం ఉంది. మాట తప్పినా మమ్మల్ని అడిగేవారు ఎవరూ లేరనే ధీమా ఉంటది. అదే మండలిలో మన నాయకులు ఉంటే ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశం ఉంటుంది. పచ్చి అబద్దాలు చెప్పి రేవంత్ ప్రజలను మోసం చేస్తున్నాడు . ఆరు గ్యారెంటీలకు ఐదు గ్యారెంటీలు అమలు చేశానని రేవంత్ నిస్సిగ్గుగా చెబుతున్నాడు. ఒక్క ఫ్రీ బస్సు మాత్రమే అమలైంది. ఫ్రీ బస్సుపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాట్లప్పుడు కేసీఆర్ రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లప్పుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వేశారని టీఆర్ పేర్కొన్నారు. నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం బాగైంది. 2014లో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉండే. 2023 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల్లో ముఖ్యంగా వరి ధాన్యంలో హర్యానా, పంజాబ్‌ను తలదన్ని అగ్రస్థానానికి ఎగబాకింది. రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిండు. నాకు ఒక్క అవకాశం ఇస్తే డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ అన్నాడు. జూన్ 9 వస్తుంది.. ఆరు నెలలు గడిచిపోయింది. కానీ రుణమాఫీ కాలేదు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగి పారేయాలంటే.. దమ్మున్న ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చానని రేవంత్ అబద్దపు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పచ్చి అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావంతులు కర్రుకాల్చి వాత పెట్టాలి. మీరు ఉదాసీనంగా ఉంటే మరిన్ని అబద్దాలాడుతూ, అసలు హామీలే ఇవ్వలేదని అంటారు. మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని రేవంత్ హామీ ఇచ్చిండు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఇవ్వలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని బుకాయిస్తున్నాడు దబాయిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజుల్లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. కేసీఆర్ హయాంలో టెట్‌కు దరఖాస్తు ఫీజు రూ. 400 పెడితే.. ఇదే రేవంత్ నానా యాగీ చేసిండు. ఇవాళ టెట్ పరీక్షకు వెయ్యి పెట్టిండు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మొదటి కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ వేస్తామన్నారు. ఆ హామీ కూడా నెరవేరలేదు. సింగరేణిలో 24 వేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. సింగరేణిని అదానీకి అమ్మేందుకు రేవంత్ సిద్ధంగా ఉన్నాడు. ఇదే విషయంపై మోదీతో రేవంత్ కూడబలుక్కున్నాడు. చివరకు సింగరేణిని కూడా ప్రయివేటుపరం చేస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు.

# జూన్ 8న చేపప్రసాదం పంపిణీ

**వెల్లడించిన బత్తిన కుటుంబ సభ్యులు**

హైదరాబాద్,మే20(పీపుల్స్ మోటివేషన్):

మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది.. బత్తిని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం అందిస్తున్నారు. ఈ ఏడాదికూడా చేప ప్రసాదం పంపిణీకి బత్తిని ఫ్యామిలీ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది మృగశిర కార్తె జూన్ 8న శనివారం ఉదయం పదకొండు గంటలకు ప్రవేశిస్తుంది. జూన్ 8 ఉదయం పదకొండు గంటల నుంచి జూన్ 9వ తేదీ ఉదయం పదకొండు గంటల వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ జరుగుతుందని తెలిపారు. చేప ప్రసాదం పూర్తిగా ఉచితంగా భక్తులకు అందిస్తామని అన్నారు. వివిధ ఫౌండేషన్ల సహకారంతో.. మెడికల్ సర్వీస్, భోజన సౌకర్యం, మంచి నీటి సరఫరా 24 గంటల పాటు ఉచితంగా భక్తులకు ఇస్తామని చెప్పారు.ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు చేప మందు ప్రసాదాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీకి గత ప్రభు త్వాలు అన్ని ఏర్పాట్లు చేసిన విధంగానే.. ఈ ప్రభుత్వాన్నిసైతం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

# ఇరాన్ తదుపరి అధ్యక్షుడిపై చర్చ

- ఖొమేనీ ఆశిస్సులు ఉంటే ఉపాధ్యక్షుడికి ఛాన్స్

టెహ్రాన్,మే20(పీపుల్స్ మోటివేషన్) :

హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందడంతో ఇప్పుడు తదుపరి దేశాక్షుడు ఎవరన్న చర్చ మొదలయ్యింది. రైసీ మృతిని ఆ దేశ స్థానిక మీడియా ధృవీకరించింది. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఇంతలో ఇరాన్ తదుపరి అధ్యక్షుడు ఎవరనే చర్చ మొదలైంది. రైసీ రాజకీయ వారసత్వాన్ని ఎవరు స్వీకరించనున్నారన్నది త్వరలో తేలనుంది. ఇరాన్ రాజ్యాంగంలో గల ఆర్టికల్ 131 ప్రకారం అధ్యక్షుడు ఆకస్మాత్తుగా చనిపోతే ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్, పార్లమెంట్ స్పీకర్, న్యాయ విభాగ అధిపతితో కౌన్సిల్ ఏర్పాటు చేస్తారు. కౌన్సిల్ ప్రతిపాదన మేరకు ఉపాధ్యక్షుడు బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. ఖమేని ఆమోదం లభిస్తే వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకుంటారు. అలా తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. 50 రోజుల్లోపు కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. పాలన అందించడంలో మహ్మద్‌కు అనుభవం ఉంది. ఇదివరకు సెటాడ్ అనే ఫౌండేషన్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. 1979లో ఇస్లాం విప్లవం తర్వాత జప్తు చేయబడిన ఆస్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిందే సెటాడ్. మహ్మద్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలంటే ఇరాన్ కీలక నేత ఖమేని ఆమోదం తప్పనిసరి అవుతుంది. మహ్మద్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో అతని ఎన్నికకు ఇబ్బందులు ఉండకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రైసి వారసుడిగా మహ్మద్ మొఖ్బర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అంతర్జాతీయ అంశాలపై మంచి పట్టు ఉంది. సెటాడ్ ఫౌండేషన్ కోసం చేసిన పనులు మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. 2010లో మహ్మద్ పేరును యూరోపియన్ యూనియన్ ఆంక్షలు జాబితాలో చేర్చింది. అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యకలాపల్లో పాల్గొన్నారని ఆరోపణలు రావడంతో చర్యలు తీసుకుంది. రెండేళ్ల తర్వాత ఆంక్షల జాబితా నుంచి మహ్మద్ పేరును యూరోపియన్ యూనియన్ తొలగించింది. అలా మహ్మద్ సెటాడ్‌లో పని చేసి ఒకవిధంగా పేరు సంపాదించారు. 2021లో ఇరాన్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. రైసీ ఆకాల మరణంతో అధ్యక్షుడు అయ్యే అవకాశం వచ్చింది.

# ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**తొలిదశలో అత్యంత పేదలకు అవకాశం**

**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు**

**అన్యాయంగా కార్డు ఉన్నవారు సరెండర్ చేయాలి**

**ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**

ఖమ్మం,మే 20(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. అయితే అక్రమంగా కార్డులు ఉన్నవారు, అర్హత లేకున్నా పొందిన వారు స్వచ్ఛందంగా కార్డులు వాపస్ చేయాలన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి, పోలేపల్లి లో నిర్వహించిన ప్రజా సమస్యలపై ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలనుంచి మంత్రి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో సమస్యలపై మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాలు అందజేసిన ప్రజలు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచానని, అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి నా గెలుపు కోసం శ్రమించి పనిచేసి అద్భుతమైన మెజారిటీతో గెలిపించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా మీ అందరి కోసం పనిచేస్తా' అని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో నిర్వహించిన ప్రజల వద్దకె శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాం రెడ్డి గెలుపు కోసం కూడా అందరూ కృషి చేశారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం లేకుండానే ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా పేద వాళ్లలో అతి పెదవాళ్ళకి ఇళ్ళు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలేరులో ఏ ఒక్కరూ మంచినీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజమైన పేదవారికి సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాలేరు ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పోగొట్టుకోనన్నారు. ఎన్నికలు ఉన్నా.. లేకపోయినా నిత్యం పాలేరు ప్రజల మద్యే ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## పిడుగుపాటుకు గేదె మృతి

**వికారాబాద్,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం తిమ్మారెడ్డిపల్లి అనుసంధాన గ్రామమైన బంగ్లా తాండ కు చెందిన లక్ష్మీనాయక్ తండ్రి తిమ్మనాయక్ అనే రైతు గేదె సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఉరుము మెరుపులతోపాటు వర్షం రావడంతో పిడుగుపాటుకు గేదె మృతి చెందింది. ఈ సందర్భంగా రైతు బోరున విలిపిస్తూ లక్ష రూపాయలు అప్పుచేసి తెచ్చుకున్నానని ఇప్పుడు ఆపు ఎలా తీర్చాలో తోచడం లేదని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు. పరిస్థితిలో ఉన్న మాకు పిడుగుపాటుకు ఎలా బతకాలో అర్థం కాని స్థితిలో ఉన్నామని బోరున విలపించాడు.

## కాంగ్రెస్ వంద రోజుల హామీల అమలు

- **అంతా జూఠా అని తేలిందన్న హరీష్ రావు**

**నల్లగొండ,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దేవరకొండలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు.. విద్యార్థి భరోసా కార్డు రాలేదు.. స్కూటీ, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి అమలు పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులెత్తేశారు అని హరీశ్‌రావు తెలిపారు. ఎన్నికల ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు.. ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదు. మెరుగైన పీఆర్‌సీని ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యావంతులు, నిరుద్యోగుల్లారా.. ఆలోచన చేసి ఓటు వేయాలి.. మీ ఓటుతో గుణపాఠం చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డిని గెలించాలి అని హరీశ్‌రావు కోరారు.కాంగ్రెస్‌కు ఓటేయడమంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లవుతుంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయి. యాజమాన్యాలు, విద్యావంతులు ఆలోచన చేసి ఓటు వేయాలి. జర్నలిస్టులకు వంద కోట్లు ఇస్తామని, వంద పైసలు కూడా ఇవ్వలేదు. వంద పైసలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలంటే? రాకేష్ రెడ్డిని గెలిపించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కానిలాల్ నాయక్ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం దేవరకొండకు హరీశ్‌రావుకు చేరుకుని రవీంద్ర కుమార్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## 'కౌంటింగ్‌లో హింసాత్మక ఘటనలకు ఛాన్స్

- **ఎన్నికల సంఘానికి ఇంటెలిజెన్స్ నివేదిక**

**అమరావతి, మే 20(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ఎన్నికల కౌంటింగ్ తేదీ దగ్గర పడుతున్న వేళ.. ఎన్నికల సంఘానికి ఇంటెలిజెన్స్ నివేదిక తాజాగా ఇచ్చింది. కౌంటింగ్ కు ముందు తర్వాత కాకినాడ సిటీ , పిఠాపురం నియోజకవర్గాల్లో అల్లర్లు జరిగే ఛాన్స్ ఉందని అప్రమత్తం చేసింది. ఆయా నియోజకవర్గాల్లోని ఏటిమొగ, దుమ్ములపేట, రామకృష్ణారావుపేటతో సహా పలు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించింది. దీంతో ఎన్నికల సంఘం ఆ ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్న చర్చ ఓ పక్క తీవ్రంగా జరుగుతుంటే.. మరో పక్క పిఠాపురంలో ఎవరు గెలుస్తారు..? అన్న ఆసక్తి మాత్రం అందరిలోనూ తీవ్రంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది.. దీనికి ప్రధాన కారణం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఓ కారణం అయితే పవన్ కల్యాణ్‌ను ఓడిస్తా... ఓడించక పోతే నా పేరు మార్చుకుంటానని శపథం ముద్రగడ పద్మనాభం సవాలుతో మరో ఉత్కంఠ పరిస్థితి నెలకొంది.ఇదిలావుంటే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్ఆర్ సీపీ అధికారంలో కొనసాగబోదని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. ఏపీలోని అధికార పార్టీకి ఘోరమైన పరాజయం ఎదురు అవుతుందని తేల్చి చెప్పారు. తాము కచ్చితంగా గెలుస్తామని.. సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పినా ఫలితం ఉండబోదని అన్నారు. ఆయన నమ్మకం వ్యక్తం చేసినట్లుగానే రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ లాంటివారు కూడా చెబుతున్నారని.. వారి పార్టీలు ఎన్నికల్లో గెలవబోవని చెప్పారు.

## చెడ్డీ గ్యాంగ్ తరహాలో చుడీదార్ గ్యాంగ్

**ఓ ఫ్లాట్‌లో చొరబడి దొంగతనం**

**హైదరాబాద్,మే 20(పీపుల్స్ మోటివేషన్) :**

హైదరాబాద్ లో చడ్డీ గ్యాంగ్ సృష్టించిన కలకలం గురించి మరువక ముందే నగరంలో మరో గ్యాంగ్ పుట్టుకొచ్చింది. చడ్డీ గ్యాంగ్ తరహాలోనే చుడిదార్ గ్యాంగ్ తయారయ్యింది. శనివారం రాత్రి ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జెక్ కాలనీలోని ఓ ప్లాట్ లో చొరబడి 4తులాల బంగారం, లక్ష రూపాయల నగదు, ఒక ల్యాప్‌టాప్ దోచుకున్నారు చడ్డీ గ్యాంగ్. వివరాల్లోకి వెళితే జెక్ కాలనిలో నివాసం ఉండే కే వెంకట్రావు అనే ప్రైవేట్ ఉద్యోగి కుటుంబంతో కలిసి ఒంగోలు వెళ్ళాడు. శనివారం వెంకట్రావు పనిమనిషి వచ్చి చూడగా ఇంటి తాళం పగలకొట్టి ఉండటం గమనించింది.ఈ ఘటన తెలుసుకున్న వెంకట్రావు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసాడు. వెంకట్రావు ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా చుడిదార్ గ్యాంగ్ పనిగా గుర్తించారు. ప్రస్తుతం చుడిదార్ గ్యాంగ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# ఒడిషాలో మోడీ విస్తృత ప్రచారం

**(మొదటి పేజీ తరువాయి)**

సమర్పించుకున్న విలువైన ఆభరణాలు ఉన్నాయి. దీనిని 1985లో చివరిసారిగా తెరిచారు. చాలాకాలంగా దానిని తెరవనందున లోపల పరిస్థితి ఎలా ఉందన్న దానిపై స్పష్టత లేదు. దాంతో 2018 ఏప్రిల్ 4న భాండాగారం పరిశీలనకు వెళ్లిన నిపుణుల బృందం రహస్య గది తాళం చెవి లేకపోవడంతో లోపలికి వెళ్లలేకపోయింది. ఆ విషయం బయటకు తెలియడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైంది. 2009 నుంచి ఒడిశాలో నవీన్ పట్నాయక్ (బీజేడీ) ప్రభుత్వం అధికారంలో ఉంది. 2014లో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నవీన్ లోపాయికారీగా మద్దతు ఇస్తూ వస్తున్నారు. పార్లమెంటులో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులన్నింటికీ బీజేడీ మద్దతిచ్చింది. దీనికి బదులుగా కేంద్రం ఆ రాష్ట్రానికి అన్నివిధాలా సహకరించింది. ప్రస్తుత ఎన్నికల్లో రెండు పార్టీలు ఒంటరిగా పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒడిశాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ ఆలయంలో ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ.. 'పూరీలో మహాప్రభు జగన్నాథుడిని ప్రార్థించాను. ఆయన ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాపై ఉండాలి మమ్మల్ని పురోగతి కొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని' తెలిపారు. పూజలు నిర్వహించిన తర్వాత.. మార్చికోట్ చౌక్ నుండి పూరీలోని మెడికల్ స్క్వేర్ వరకు రెండు కిలోమీటర్ల రోడ్ షోలో పాల్గొన్నారు. బీజేపీ పూరీ లోక్‌సభ అభ్యర్థి సంబిత్ పాత్రతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రత్న భాండార్ తాళాలు మిస్ కావడంపై అధికార బీజేడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 25 ఏళ్లుగా బిజూ జనతా దళ్ ప్రభుత్వం ఉన్నా రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. బీజేడీ హయాంలో పూరీలో ఉన్న జగన్నాథ ఆలయం కూడా సురక్షితం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడ్డాక అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని వెల్లడించారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందో దేశ ప్రజలంతా చూశారన్నారు. 21వ శతాబ్దపు ఒడిశా అభివృద్ధిలో వేగం కావాలని, అది కేవలం బీజేపీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత 10 రోజుల్లో ప్రధాని మోదీ ఒడిశాలో పర్యటించడం ఇది రెండోసారి. ఒడిశాలో ఎన్నికల ముందు బీజేపీ, బీజేడీ పొత్తు పెట్టుకున్నాయి. ఆ తర్వాత విఫలమవడంతో ఆ పార్టీల మధ్య పోరు మరింత ముదిరింది. 2009లో తమ భాగస్వామ్యాన్ని ముగించడానికి ముందు బీజేపీ-బీజేడీ తొమ్మిదేళ్ల పాటు ఒడిశాను పొత్తుతో పాలించాయి.



## ముందస్తు వ్యూహం ప్రకారమే దాడులు

**ఎపి ఎన్నికల హింసపై సిట్ నివేదిక**

**డిజిపి గుప్తాకు అందచేసిన సిట్ చీఫ్ బ్రిజ్‌లాల్**

**అమరావతి,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో ఎన్నికల పోలింగ్ రోజు, ఆ తర్వాత జరిగిన హింసపై సిట్ తన ప్రాథమిక నివేదికను డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు అందించింది. ఈ నివేదికను సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్‌లాల్ డీజీపీకి అందజేశారు. మూడు జిల్లాల్లో రెండు రోజుల పాటు పర్యటించిన ఈ బృందం.. ఆదివారం అర్ధరాత్రి వరకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగించింది. పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ అధికారులు గుర్తించారు. ఈ దమనకాండపై రెండు రోజులపాటు విచారణ జరిన సిట్.. అల్లర్లు జరిగిన ప్రాంతాలకు వెళ్లి పరిశీలించి విచారణ జరిపింది. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలపై సిట్ ఇచ్చిన 150 పేజీల నివేదికలో పలు కీలకాంశాలను పొందు పరిచింది. మూడు జిల్లాల్లో దాదాపు 33 హింసాత్మక ఘటనలు జరిగినట్లు తేల్చింది. పల్నాడు జిల్లాలోని 3 అసెంబ్లీ స్థానాల్లో 22 కేసులు, అనంతపురం జిల్లా తాడిపత్రిలో 7 కేసులు, తిరుపతి జిల్లాలోని 2 అసెంబ్లీ స్థానాల్లో 4 కేసులు నమోదైనట్లు సిట్ వెల్లడించింది. క్షేత్రస్థాయిలో పోలీసులు, బాధితులు, ఇతర వర్గాల నుంచి సాక్ష్యాలు సేకరించి నివేదిక రూపొందించినట్లు పేర్కొంది. 33 కేసుల్లో ఎఫ్ఐఆర్ ప్రకారం 1,370 మంది నిందితులుగా ఉన్నారని, ఇప్పటి వరకు 124 మంది అరెస్టయ్యారని తెలిపింది. మిగతావారిని కూడా అరెస్ట్ చేయాలని సూచించింది. రెండు వర్గాల ఘర్షణలు మరణాలకు కారణమై ఉండేవని తేల్చింది. కేసుల దర్యాప్తులోనూ తీవ్ర లోపాలు గుర్తించినట్లు సిట్ తన నివేదికలో పేర్కొంది. మరోవైపు నమోదైన ఎఫ్ఐఆర్‌లో కొత్త సెక్షన్లు చేర్చే అంశంపైనా సిట్ సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. కొత్తగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలా? వద్దా అనే అంశంపైనా నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. హింస జరుగుతుందని తెలిసీ కొందరు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా సిట్ నిర్ధరించింది. స్థానిక నేతలతో కుమ్మక్కైన పోలీసులు హింస జరుగుతున్నా.. మిన్నకుండిపోయారని ఈ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కొందరు పోలీస్ అధికారులపైనా కేసులు నమోదు చేసే అవకాశం కనబడుతోంది. ఈ ఘటనల్లో ఉపయోగించిన రాళ్లు, కర్రలు, రాడ్లు వంటి సామగ్రికి సంబంధించిన ఆధారాలూ సేకరించిన సిట్.. ఈ ఘటనలతో సంబంధం ఉన్న పలువురు రాజకీయ నేతల్ని సైతం అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా తీసుకోవాల్సిన భద్రతాపరమైన చర్యలపైనా కొన్ని సిఫారసులు చేసినట్లు తెలుస్తోంది. ఈ నివేదికను డీజీపీ.. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ప్రభుత్వం ద్వారా అందించనున్నారు. ఈ ఘటనలపై పూర్తి నివేదికను ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని సిట్ కోరే అవకాశం ఉంది. ఏపీలో ఎన్నికలకు ముందు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ ఆదేశాల మేరకు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 13 మంది సభ్యులతో సిట్ బృందాన్ని ప్రభుత్వం నియమించింది. హింసాత్మక ఘటనలు జరిగిన ప్రాంతాల్లో సిట్ విచారణ పూర్తి చేసింది. సోమవారం సాయంత్రం డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో సిట్ సారథి వినీత్ బ్రిజ్ లాల్ భేటీ అయ్యారు. 150 పేజీలతో సుదీర్ఘ నివేదికను వినీత్ బ్రిజ్ లాల్ డీజీపీ కి సమర్పించారు. ఇప్పటికే పలు స్టేషన్లలో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యారు. ఘర్షణ తీవ్రతను బట్టి పలు ఠాణాల్లోని నమోదైన కేసులకు సంబంధించి కొన్ని సెక్షన్లు మార్పులు చేయాలని సిట్ నివేదికలో ఉన్నట్లు.. కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అంశాన్ని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. ఈ దమనకాండపై రెండు రోజులపాటు అల్లర్లు జరిగిన ప్రాంతానికి వెళ్లి విచారణ జరిపింది. ప్రతి అంశాన్ని సిట్ అధికారులు పరిగణలోకి తీసుకున్నారు. అల్లర్లపై డీజీపీకి సిట్ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. సిట్ ఏపీ అల్లర్లపై మరో నివేదిక ఇవ్వనుంది. ఇవాళ ఇచ్చిన ప్రాథమిక నివేదికలోనే కీలక సిఫార్సులు, గుర్తించిన అంశాలు పొందుపర్చింది. ప్రస్తుతానికి 2 రోజుల విచారణ ముగిసినప్పటికీ కేసులపై పరివేక్షణ ఇకపై కూడా చేయనునుంది. కేసుల పరివేక్షణపై పురోగతితో మరో రిపోర్ట్ సిద్ధం చేయనుంది. అల్లర్లను చాలా తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తున్నట్లు సిట్ నివేదికలో పేర్కొంది. మరణాలకు దారి తీసే స్థాయిలో రాళ్ల దాడికి తెగబడ్డారని తెలిపింది. రెండు గ్రూపులుగా విడిపోయి దాడులకు ర్యాలీలు, కర్రలతో తెగబడ్డారని స్పష్టం చేసింది. అల్లర్లపై నమోదైన కేసుల దర్యాప్తుపై నిరంతరం పరివేక్షణ చేయనున్న సిట్ పురోగతి రిపోర్ట్ కౌంటింగ్ లోపు డీజీపీకి ఇచ్చే ఛాన్స్ ఉంది. అల్లర్లకు సంబంధించి ఇప్పటి వరకు ఏడు కేసులు నమోదైనట్లు పేర్కొంది. 728 మంది అల్లర్లలో పాల్గొన్నట్లు గుర్తించింది. ఇప్పటి వరకు రాళ్లదాడిలో పాల్గొన్న 396 మందిని పోలీసులు గుర్తించినట్లు తెలిపింది. అల్లర్లలో పాల్గొన్న మరో 332 మందిని గుర్తించాల్సి ఉంది. ఇప్పటి వరకు టీడీపీ, వైసీపీకి చెందిన 91 మందిని అరెస్ట్ చేశారు. అజ్ఞాతంలో ఉన్న 634 మందిని అరెస్ట్ చేయడానికి పోలీసు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. మరో ముగ్గురికి 41ఏ నోటీసులు జారీ చేశారు. కాగా.. తాడిపత్రిలో నమోద్తైన కేసులలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఆయన కుమారుడు హర్ష, అలాగే జేసీ ప్రభాకర్ రెడ్డి, జేసీ కుమారుడు ఎమ్మెల్యే అభ్యర్థి అస్మిత్ రెడ్డి ఉన్నారు.

## బెంగళూరు రేవ్ పార్టీలో నేను లేను

**నేను ఇంట్లోనే నిక్షేపంగా ఉన్నా**

**నిజాలు తెలుసుకుని వివరాలు ఇస్తే మంచి**

**వీడియో సందేశం విడుదల చేసిన నటుడు శ్రీకాంత్**

**బెంగళూరు,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

బెంగళూరు శివారు ప్రాంతంలో నిర్వహించిన రేవ్ పార్టీలో తెలుగు సినీ నటుడు శ్రీకాంత్ ఉన్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఆ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని, తానసలు ఆ పార్టీకే వెళ్లలదేని శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆయన వివరణ ఇస్తూ తన ఇంట్లో నుంచే ప్రత్యేకంగా వీడియోను రికార్డ్ చేసి విడుదల చేశారు. ఆ వీడియోలో శ్రీకాంత్ మాట్లాడుతూ 'నేను హైదరాబాద్‌లోని మా ఇంట్లోనే ఉన్నా, బెంగుళూరు రేవ్ పార్టీకి నేను వెళ్లినట్లు, నన్ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు నాకు ఫోన్ కాల్స్ వచ్చాయి. కొన్ని వీడియో క్లిప్స్ చూశా, కొంతమంది మీడియా మిత్రులు నాకు ఫోన్ చేసి క్లారిటీ తీసుకోవటంతో నాకు సంబంధించిన వార్తలను వారు రాయలేదు. అయితే కొన్నింటిలో మాత్రం నేను బెంగుళూరులోని రేవ్ పార్టీకి వెళ్లానని వార్తలు వచ్చాయి. ఆ న్యూస్ చూసి నాతో సహా మా కుటుంబ సభ్యులందరూ నవ్వుకున్నాం అని శ్రీకాంత్ అన్నారు. మొన్న ఈ మధ్య నా భార్యతో నాకు విడాకులు ఇప్పించేశారు, ఇప్పుడేమో రేవ్ పార్టీకెళ్లానని అన్నారు, అయితే వార్తలు రాసిన వాళ్లు తొందపడటంలో తప్పులేదనిపించింది. ఎందుకంటే రేవ్ పార్టీలో దొరికిన అతనెవరో కానీ, కొంచెం నాలాగే ఉన్నాడు, అతడికి కాస్త గడ్డం ఉంది, ముఖం కవర్ చేసుకున్నాడు. నేనే షాకయ్యా, అయితే అది నేను కాదు. దయచేసి అది ఎవరైనా నేనే అంటూ నమ్మొద్దు. ఎందుకంటే రేవ్ పార్టీలకు, పబ్స్ వెళ్లే వ్యక్తిని కాను నేను, ఎప్పుడైనా బర్త్ డే పార్టీలకు వెళ్లినా కొంత సేపు అక్కడి ఉండి వచ్చేస్తానంతే. రేవ్ పార్టీ ఎలా ఉంటుందో కూడా నాకు తెలియదని శ్రీకాంత్ అన్నారు. మీడియా మిత్రులు సహా ఎవరూ నమ్మొద్దు, విషయం తెలుసుకోకుండా.. రేవ్ పార్టీలో పట్టుబడ్డ శ్రీకాంత్ అంటూ థంబ్ నెయిల్స్ పెట్టేసి రాసేస్తున్నారు, నాలాగా ఉన్నాడనే మీరు పొరబడి ఉంటారని నేను అనుకుంటున్నా, అందుకే ఈ వీడియో చేస్తున్నా. నేను ఇంట్లోనే ఉన్నాను. దయచేసి తప్పుడు కథనాలను నమ్మొద్దని ఆయన అన్నారు.

## కెసిఆర్‌కు పట్టిన గతే జగన్‌కూ తప్పదు

**జగన్ అహంకారంతోనే ఓడిపోతున్నారు**

**మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,మే 20(పీపుల్స్ మోటివేషన్):**



ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఇచ్చిన ఉచితాలకు.. ఆయన ఇంట్లో కూర్చుని గెలివాలని కాని ఆ పరిస్థితి లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఓడించినట్లే.. జగన్ అహంకారమే ఆయనను ఓడిస్తోందని విమర్శించారు.జగన్.. అభివృద్ధిపై దృష్టి పెడితే మరోలా ఉండేదన్నారు. ఏపీ, తెలంగాణలో రోడ్లు దారుణంగా ఉన్నాయని అన్నారు. సోమవారం మీడియాతో కిషన్‌రెడ్డి చిట్‌చాట్ నిర్వహించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీని బీజేపీ ఖచ్చితంగా గెలుస్తోందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిపై గతంలో ÷ైటర్ అనే అభిప్రాయం ఉండేదని.. ప్రస్తుతం అతనిపై బ్లాక్ మెయిలర్ అనే ముద్ర పడిందని విమర్శించారు. కాంగ్రెస్ క్యాడర్, లీడర్ ఆయనకు సహకరించటం లేదని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందని... బీఆర్ఎస్ ప్రభావం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీ ఎన్నిక రావటం బీజేపీకి కలసి వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

మంగళవారం । మే । 21 । 2024



# వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్

- యాసంగిలో 35 లక్షల టన్నుల ధాన్యం సేకరణ
- మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ
- తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరలకే సేకరణ
- స్కూళ్ల ఆధునీకరణకు 600 కోట్లు కేటాయింపు
- మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు
- కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఎ ఆదేశాల మేరకు చర్యలు
- జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాకు ఆహ్వానం
- కేబినేట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు



**హైదరాబాద్,మే 20(పీపుల్స్ మోటివేషన్) :**

రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. యాసంగిలో రైతుల పండించిన ధాన్యం సుమారు 36 లక్షల మెట్రిక్ టన్నులు పౌరసరఫరాల శాఖ సేకరించింది. ఈ సేకరించిన ధాన్యానికి 3 రోజులలోపే గతంలో రైతులకు ఎన్నడూ లేనట్లుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఎప్పుడూ ధాన్యాన్ని ఇలా సేకరించలేదు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ధాన్యం వేగంగా సేకరించడంతో పాటు 3 రోజుల్లోపే నగదు జమ చేశామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని, ఈ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోళ్లపై పూర్తి బాధ్యత కలెక్టర్లకే అప్పగించారు. రైతులకు నష్టం జరగకుండా చివరి గింజ వరకూ కొనాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు.అకాల వర్షాలతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నా ధాన్యం తడిచిపోయింది. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ధాన్యం తడిచిన రైతులు ఆందోళన చెందవద్దని, కనీస మద్ధతు ధరకే కొంటామని భరోసా ఇచ్చారు. ఎలక్షన్ కోడ్ ఉండటంతో ఎన్నికల సంఘం అనుమతితో తెలంగాణ మంత్రివర్గం సోమవారం సమావేశమైంది. రాష్ట్ర రైతులకు సీజన్ ప్రారంభం కాబోతోంది, పండించిన ధాన్యం సమస్య ఉంది, స్కూల్స్ ప్రారంభం కానున్నాయి, కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఓ నివేదిక ఇచ్చింది. దానిపై చర్చించేందుకు కేబినెట్ భేటీ అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, రేషన్ బియ్యం, ఇతర పథకాలు 36 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. ఎన్నికల సమయంలో సన్న బియ్యం ఇస్తామని చెప్పినట్లు చేస్తామన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రకటించారు. విత్తనాలు, ఎరువులు, రైతులకు సంబంధించి ఇతరత్రా అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతాం. అధికారిక కంపెనీల ద్వారా విత్తనాలు కొనుగోలు చేయాలని, రిసీప్ట్ ను పంట వచ్చే వరకు భద్రపరుచుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. సుమారు రూ.600 కోట్లు వెచ్చించి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా స్కూళ్లను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. స్కూళ్లను మోడ్రన్ పాఠశాలలుగా చేసి చూపించడం ఇందిరమ్మ పాలన అన్నారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి శ్రీధర్ బాబును అధ్యక్షుడిగా నియమించామని చెప్పారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ప్రకారం.. మేడిగడ్డ పగుళ్లు, అన్నారం లీకేజీ, మూడో డ్యామ్ ప్రమాదం ఉందని కనుక.. చుక్క నీరు ఆపొద్దని గేట్లు తెరవాలని రిపోర్టులో ఉందన్నారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని నిర్ణయించామని అన్నారు. ఎంఎస్‌పీ కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ చెల్లించకూడదని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రానికి అవసరమైన సన్న బియ్యం అంతా రాష్ట్రంలోనే సేకరిస్తాం అన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణుల కమిటీ ఏం చెప్తే అది చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.మంత్రివర్గంలో మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన మధ్యంతర నివేదికపైనా చర్చించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం విషయంలో ఎన్‌డీఎస్ఏ సూచనలకనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. 'మేడిగడ్డకు మరమ్మతులు చేస్తే.. సరి అవుతుందన్న గ్యారెంటీ లేదని, నీరు నిల్వ చేసే పరిస్థితి కూడా లేదని ఎన్‌డీఎస్ఏ కమిటీ చెప్పింది. అందుకే, తాత్కాలికంగా ఏమైనా ఏర్పాటు చేసైనా సరే రైతులకు నీరు ఇవ్వాలని భావిస్తున్నాం' అన్నారు.బ్యారేజ్‌ల సేఫ్టీపై ఎక్స్‌పర్ట్ కంపెనీలతో పరిశీలన చేయించి రిపోర్ట్ తీసుకుంటామన్నారు. ఆ రిపోర్ట్ ఆధారంగానే మరమ్మతులు చేపడుతామన్నారు. తక్కువ ఖర్చుతో నీటిని లిఫ్ట్ చేసేందుకు అవకాశం ఉంటే పరిశీలించాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. జూన్ 2తో తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సభకు సోనియా గాంధీతో పాటు తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన వారిని ఆహ్వానిస్తామన్నారు. వేడుకల నిర్వహణకు ఈసీకి లేఖ రాయాలని నిర్ణయించామన్నారు.

## నలుగురు ఇస్లామిక్ ఉగ్రవాదుల పట్టివేత

**అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్**

**నలుగురు శ్రీలంక వాసులుగా గుర్తింపు**

**అహ్మదాబాద్,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

విమానాశ్రయంలో నలుగురు ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులను గుజరాత్ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ నలుగురు ఉగ్రవాదులు శ్రీలంకకు చెందిన వారు కాగా.. వారు హింసను సృష్టించడానికి ముఖ్యమైన ప్రదేశాలను లక్ష్యంగా చేసుకునే పనిలో ఉన్నారని పోలీసు వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదులను మహ్మద్ నుస్రత్, మహ్మద్ నఫ్రాన్, మహ్మద్ ఫారిస్, మహ్మద్ రస్దీన్‌లుగా గుర్తించారు. గుజరాత్ ఉగ్రవాద నిరోధక స్క్వాడ్ కీలక అరెస్టులు చేసింది. నిషేధిత ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా తో సంబంధాలున్నట్టు అనుమానిస్తున్న నలుగురు ఉగ్రవాదులను అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రంలో సోమవారంనాడు అరెస్టు చేసింది. వీరిని శ్రీలంక జాతీయులుగా గుర్తించారు. వీరి కార్యకలాపాలు, వ్యూహాలపై మరింత సమాచారాన్ని రాబట్టేందుకు అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఐఎస్ఎస్ఎస్ టెర్రరిస్టుల అరెస్టు నేపథ్యంలో విమానాశ్రయం చుట్టూ భద్రతను మరింత పెంచారు. కాగా, అరెస్టు అయిన నలుగురు ఐఎస్ ఉగ్రవాదులను ఇంటరాగేషన్ కోసం గుర్తుతెలియని ప్రాంతానికి తీసుకువెళ్లినట్టు సమాచారం. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ వద్ద ఉగ్రవాదుల సంచారం వెనుక కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు. క్వాలిఫయర్, ఎలిమినేటర్ మ్యాచ్‌ల కోసం మూడు ఐపీఎల్ టీమ్‌లు విమానాశ్రయానికి చేరుకోవడానికి ముందు ఐఎస్ ఉగ్రవాదులను గుజరాత్ ఏటీఎస్ ఈ అరెస్టులు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నలుగురు ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులు తొలుత కొలంబో నుంచి చెన్నై చేరుకున్నారని, ఆ తర్వాత అక్కడి నుంచి అహ్మదాబాద్‌కు చేరుకున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మూలాల ప్రకారం.. వారు అహ్మదాబాద్ విమానాశ్రయంలో తమ పాకిస్థానీ హ్యాండ్లర్ల నుండి సందేశం కోసం ఎదురు చూస్తున్న సమయంలో గుజరాత్ పోలీసుల యాంటీ టెర్రరిజం స్క్వాడ్ వారు పట్టుకున్నారు. ఈ క్రమంలో.. వారి నుంచి కొన్ని పాక్ తయారీ ఆయుధాలు కూడా లభించాయి. ఇదిలా ఉంటే.. అంతకుముందు ఏప్రిల్‌లో గుజరాత్ ఏటిఎస్ , నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో గుజరాత్ తీరంలో 14 మంది పాకిస్తానీ పౌరులను అరెస్టు చేసింది. వారి వద్ద నుండి 602 కోట్ల రూపాయల విలువైన 86 కిలోల నిషిద్ధ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్, రాజస్థాన్‌లలో 'మియావ్ మియావ్'గా ప్రసిద్ధి చెందిన నిషేధిత డ్రగ్ మెఫెడ్రోన్‌ను తయారు చేస్తున్న మూడు ల్యాబ్‌లను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఛేదించింది. ఈ క్రమంలో ఏడుగురిని అరెస్టు చేసింది.

## డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియ సరళతరం

**ప్రైవేట్ సంస్థలు జారచేసేలా నిబంధనలు సడలింపు**

**జూన్ 1నుంచి అమల్లోకి రానున్న కొత్త విధానం**

**న్యూఢిల్లీ,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

వాహనాన్ని నడిపేందుకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ఈ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలంటే పెద్ద పక్రియ ఉంటుంది. ఆర్టీఓ కార్యాలయం చుట్టూ తిరగాలి. ముందుగా స్లాట్ బుకింగ్, డ్రైవింగ్ టెస్ట్, బయో మెట్రిక్ తదితర అంశాల కోసం ఆర్టీఓ ఆఫీసు చుట్టూ నాలుగైదుసార్లు తిరిగితే గానీ డ్రైవింగ్ లైసెన్స్ అందుకోలేరు. ఈ సమస్యలకు చెక్ పెడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. జూన్ ఒకటో తేదీ నుంచి కొత్త రూల్స్ అమల్లోకి వస్తున్నాయి. దీని ప్రకారం ఆర్టీఓ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణ చేయనక్కర్లేదు. స్లాట్ బుకింగ్.. డ్రైవింగ్ టెస్ట్ అవసరం లేదు. ఎటువంటి టెస్టుల్లేకుండానే తేలిగ్గానే డ్రైవింగ్ లైసెన్స్ పొందొచ్చు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రోడ్డు రవాణా సంస్థ జారీ చేసిన నిబంధనల ప్రకారం ఇక నుంచి ప్రైవేట్ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్‌లే డ్రైవింగ్ టెస్టులు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేస్తాయి. డ్రైవింగ్ లో శిక్షణ పూర్తి చేశాక.. టెస్ట్ చేసి మరీ ప్రైవేట్ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు డ్రైవింగ్ సర్టిఫికెట్ జారీ చేస్తాయి. ఈ సర్టిఫికెట్ ఆధారంగా డ్రైవింగ్ లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకుంటే తేలిగ్గానే పొందొచ్చు.అన్ని రకాల డ్రైవింగ్ సంస్థలకు కేంద్ర రోడ్డు రవాణా సంస్థ ఈ తరహా అనుమతులు ఇవ్వదు. ఫోర్ వీల్ డ్రైవింగ్ టెస్ట్ సంస్థకు మూడెకరాల భూమి ఉండాలి. నిబంధనలకు అనుగుణంగా డ్రైవింగ్ టెస్టులు నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు ఉండాలి. డ్రైవింగ్ శిక్షణ ఇచ్చే వారు కూడా హైస్కూల్ విద్య పూర్తి చేసుకోవడంతోపాటు డ్రైవింగ్‌లో ఐదేండ్ల అనుభవంతోపాటు బయో మెట్రిక్ టెక్నాలజీపై అవగాహన ఉండాలి. లైట్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ నాలుగు వారాలు గానీ, కనీసం 29 గంటల శిక్షణ గానీ ఉండాలి. ఇందులో 21 గంటలు ప్రాక్టికల్, ఎనిమిది గంటలు థియరీ ఉండాలి. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆరు వారాలు, 39 గంటల శిక్షణ అవసరం. 31 గంటల పాటు ప్రాక్టికల్, మిగతా ఎనిమిది గంటలు థియరీ ఉంటుంది. ఈ నిబంధనలు పాటించే వారికి మాత్రమే డ్రైవింగ్ టెస్ట్ సర్టిఫికెట్ జారీచేసే అధికారం కల్పిస్తుంది కేంద్ర రోడ్డు రవాణా సంస్థ. ఇలా ప్రైవేట్ డ్రైవింగ్ సంస్థల ద్వారా తీసుకునే డ్రైవింగ్ సర్టిఫికెట్‌తో లైసెన్స్ కోసం దరఖాస్తు చేయాలి. అలా చేస్తే ఎటువంటి ఇతర పరీక్షల్లేకుండానే లైసెన్సు మంజూరు అవుతుంది. అయితే ముందుగా ఆర్టీవో ఆఫీసులో ఎల్ఎల్ఆర్ తీసుకున్న తర్వాత ఈ పక్రియ చేపట్టాల్సి ఉంటుంది.

## యాదాద్రిలో నారసింహ జయంత్యుత్సవాలు

**యాదగిరిగుట్ట,మే 20(పీపుల్స్ మోటివేషన్):** యాదాద్రి పుణ్యక్షేత్రంలో నారసింహుడు జయంత్యుత్సవాలు పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా సోమవారం ఉదయం మొదలయ్యాయి. విశ్వక్‌సేన ఆరాధన, స్వస్తివాచనంతో మూడు రోజుల ఉత్సవాలకు ఆలయాధికారులు, పండితులు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆది పూజల్లో ఆలయ ఈవో భాస్కరరావు, వంశపారంపర్య ధర్మకర్త నరసింహ మూర్తి పాల్గొన్నారు. సాయంత్రం జరిగే అంకురార్పణ క్రతువులతో ఈ వేడుకలు ప్రారంభంకానున్నాయి.

## శాంతిభద్రతలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**పల్నాడు ఎస్పీ మల్లికా గార్గ్ హెచ్చరిక**

**పల్నాడు,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

పల్నాడు జిల్లా నూతన ఎస్పీగా మల్లిక గార్గ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ పక్రియను సజావుగా నిర్వహించడమే తన ముందున్న మొదటి లక్ష్యమని తెలిపారు. లా ఆర్డర్ విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు దేశంలో ప్రశాంతమైన రాష్ట్రంగా పేరు ఉండేదని ఆమె ప్రస్తావించారు. ప్రస్తుతం జరిగిన హింసాత్మక ఘటనల కారణంగా పల్నాడు జిల్లాలో అశాంతి నెలకొందని, తిరిగి ప్రశాంతత పరిస్థితులను నెలకొల్పేందుకు తనవంతు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.రాజకీయ నాయకులు లా అండ్ ఆర్డర్‌ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ మల్లిక గార్గ్ హెచ్చరించారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో తప్పుడు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆమె స్టాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు. కాగా ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో, అనంతరం కూడా చోటుచేసుకున్న హింసకు బాధ్యులుగా ఉన్న ఎస్పీని ఎన్నికల సంఘం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆ స్థానంలో మల్లిక గార్గ్‌ని ఈసీ నియమించింది.

## నిలిచిపోనున్న ఆరోగ్య శ్రీ సేవలు

**బకాయిలు చెల్లించకపోవడంతో ఆస్పత్రుల నిర్ణయం**

**అమరావతి,మే 20(పీపుల్స్ మోటివేషన్):**

ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ కింద అందించే సేవలను ఈనెల 22నుంచి రాష్ట్రంలో నిలిపివేయాలని నెట్‌వర్క్ ఆస్పత్రులు నిర్ణయం తీసుకున్నాయి. ఈ మేరకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో లక్ష్మి షాకు స్పెషాలిటీ ఆస్పత్రుల అసోషియేషన్ లేఖ రాసింది. తాము మే 2వ తేదీన సేవలు నిలిపి వేస్తామని ప్రకటిస్తే కేవలం రూ. 50 కోట్లు మాత్రమే ఈహెచ్ఎస్ కింద చెల్లించారని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద నయాపైసా కూడా చెల్లించలేదని అన్నారు. ఆరోగ్య శ్రీ కింద రూ.1500 కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ బకాయిలు చెల్లించాలని చాలా సార్లు కోరినప్పటికీ ఉపయోగం లేకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కాసేపటి క్రితం లేఖ కాపీలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎన్నికల కమిషన్ సీఈవో, వైద్యారోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలకు పంపామని యాజమాన్యాల సంఘం పేర్కొంది. ఈహెచ్ఎస్ బిల్లులూ బకాయిలున్నాయని, ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో ఆస్పత్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని చెప్పారు. బిల్లుల పెండింగ్‌తో ఆర్థికంగా చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని.. ట్రస్ట్ బకాయిపడ్డ రూ.1,500 కోట్లను వెంటనే చెల్లించి, సమస్యల పరిష్కారానికి సహకరించాలని స్పెషాలిటీ ఆస్పత్రుల అసోషియేషన్ కోరింది.

## విశాఖ కంచరపాలెం ఘటన దారుణం

**ఎన్నికల సంఘానికి అచ్చన్నాయుడు లేఖ**

**కఠిన చర్యలు తీసుకోవాలని వినతి**

**అమరావతి,మే 20(పీపుల్స్ మోటివేషన్) :**

విశాఖ కంచరపాలెంలో తమకు ఓటు వేయలేదన్న కారణంతో ఓ కుటుంబంపై వైకాపా శ్రేణులు దాడి చేసిన ఘటనపై కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి, డీజీపీకి తెదేపా ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు.. ఘటనకు సంబంధించిన వార్తలను ప్రసారం చేసిన సంస్థలపై కేసులు పెట్టడాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. మీడియాపై కేసులు ఎత్తివేసి, కేసును తప్పుదారి పట్టించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం పలు ప్రాంతాల్లో జరిగిన హింసపై ఈసీ జోక్యం చేసుకోవడంతోనే పరిస్థితులు అదుపులోకి వచ్చాయని లేఖలో పేర్కొన్నారు. విశాఖ ఘటనలో బాధితుల గళం వినిపించిన ఈటీవీ, ఏబీఎన్ సిబ్బందితో పాటు భాజపా నేత విష్ణుకుమార్ రాజుపైనా కేసులు నమోదు చేశారని చెప్పారు. ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలను ప్రసారం చేయడం తప్పేలా అవుతుందని ప్రశ్నించారు. ప్రాథమిక హక్కుల్ని కాలరాస్తూ మీడియాపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకునేలా ఈసీ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. విశాఖలో హింసను అదుపుచేయడంలో విఫలమైన పోలీసు అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ కేసులతో మీడియా గళాన్ని నొక్కే ప్రయత్నం చేసిన పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలని ఈసీకి రాసిన లేఖలో అచ్చెన్న కోరారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

**ఆదిలాబాద్,మే 20(పీపుల్స్ మోటివేషన్) :**

ఆదిలాబాద్ జిల్లా మావల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ జిల్లా కడెం గ్రామానికి చెందిన నర్సయ్య, ఆయన భార్య రాధ ద్విచక్ర వాహనంపై ఆదిలాబాద్ వైపునకు వెళ్తున్నారు. ఈ క్రమంలో మావల పోలీసు స్టేషన్ పరిధిలోని హరితవనం ఎదుట 44వ నంబరు జాతీయ రహదారిపై వీరిద్దరూ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ముందు చక్రం రాడ్ విరిగిపోయింది. దీంతో ఇద్దరూ కిందపడి గాయపడ్డారు. ఘటనాస్థలికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది కిషన్, ముజఫర్ క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి రిమ్స్‌కు తరలించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation




# ఎన్టీఆర్-నీల్ మూవీ

ఆగస్టులో షూటింగ్ ఉంటుందని ప్రకటన

ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్‌కు ఉండే క్రేజ్, ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంచనాలకు అనుగుణంగానే తారక్ భారీ, క్రేజీ సినిమాలను లైనప్ చేస్తున్నారు. అందులో భాగంగా కె.జి.యఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ సినిమా చేస్తున్నారు. 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి చాలా కాలమైంది. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్‌ను ఆగస్ట్ 2024 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్ డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్‌డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్‌ను పనుల్లో ఉన్నారు. అభిమానులు, సినీ ప్రేమికులు అంచనాలను మించేలా సినిమాను రూపొందించనున్నారు. ఎన్టీఆర్‌కున్న మాస్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆన్ స్క్రీన్‌పై ప్రెజెంట్ చేస్తూ యూనిక్ మాస్ క్రేజ్ క్రియేట్ చేసి దాన్ని మరో రేంజ్‌కు తీసుకెళ్లేలా ఎ÷-లాన్ చేస్తున్నారు డైరెక్టర్ ప్రశాంత్ నీల్. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ సినీ ఇండస్ట్రీలో సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందని అభిమానులు, ప్రేక్షకులు భావిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఈ సినిమా రూపొందనుంది. కె.జి.యఫ్ సినిమాకు ధీటుగా భారీ స్కేల్‌తో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చేలా సినిమాను తెరకెక్కించటానికి ఎ÷-లానింగ్ జరుగుతోంది. ఆగస్ట్ నెలలో షూటింగ్ ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్‌లో పాల్గొంటారు.

# ఎనిమిదేళ్ల తరవాత దర్శనం

**మిరాయి సినిమాతో మంచు మనోజ్**




సుమారు ఎనిమిది సంవత్సరాల విరామం తరువాత మంచు మనోజ్ వెండితెరపై కనిపించనున్నారు. అదే విషయాన్ని మనోజ్ తన పుట్టినరోజైన మే 20పురస్కరించుకున తన అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'మిరాయి' సినిమా నుండి మనోజ్ పాత్ర చిత్రాన్ని ఈరోజు విడుదల చేశారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకుడు, తేజ సజ్జ ప్రధాన పాత్ర పోషిస్తున్న, ఈ సినిమాని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఈ సందర్భంగా మంచు మనోజ్ తన అభిమానులను ఉద్దేశించి ఒక భావోద్వేగ మాటలు చెప్పారు. సుమారు ఎనిమిది సంవత్సరాలు అయింది, నేను సినిమాలు చేసి. 'ఎందుకంటే నాకు మెయిన్ అమ్మ అంటే సినిమా, మీరందరూ నాపై ఇంత ప్రేమ చూపిస్తున్నారు అంటే అది సినిమా వల్లే కదా. అందుకే నేను సినిమా చెయ్యాలి అనుకొని గత మూడు నాలుగు సంవత్సరాల నుండి కథలు వింటూ వస్తున్నాను. నాకు ఏదైనా కొత్తగా చెయ్యాలి, ఏది చేసినా మనస్ఫూర్తిగా చెయ్యాలి, సినిమా కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు, నాకు సినిమా నచ్చి, కథ నచ్చి చెయ్యాలని అలా వెతుక్కుంటూ వెళ్లాను,' అని చెప్పారు మనోజ్. 'నేను సినిమాలు మళ్ళీ చేద్దాం అనుకున్న సమయంలో ఎన్నో కథలు వచ్చాయి, వింటూ వున్నాను. అందులో కొన్ని నచ్చాయి కానీ అవి ఏవో కారణాలతో కుదరలేదు, నాకు కొన్ని నచ్చలేదు, నిరాశ పడ్డాను, వేచి చూసాను, ఓపిక అంటే ఏంటో తెలుసుకున్నాను, అప్పుడు ఓపిక విలువ ఏంటో కూడా తెలుసుకున్నాను,' అని చెప్పారు మనోజ్. ఆ సమయంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని గారు వచ్చారు, అలాగే తేజ సజ్జ కి కూడా థాంక్స్ చెప్పాలి, ఎందుకంటే అతనే ఈ కథని నా దగ్గరకి పంపి ఒక్కసారి విను అని చెప్పాడు. నువ్వు నేను కలిసి చెయ్యాలి, స్క్రిప్ట్ వినాలి అని చెప్పారు తేజ సజ్జ. ఇది అదిరిపోయే స్క్రిప్ట్, రెండు భాగాలుగా వస్తుంది, పార్టు వన్, పార్టు 2 లలో వస్తుంది, మొదటి పార్టు ఏప్రిల్ 18, 2025లో విడుదలవుతుంది, ఇంతకంటే ఈ సినిమా గురించి నేను ఎక్కువ చెప్పకూడదు, అని తన గురించి చెప్పారు మనోజ్. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కూడా ఇవాళే.. అందుకే తన మిత్రుడు తారక్ కి పుట్టినరోజు శుభాకాంక్షురాలు తెలిపారు మనోజ్. 'దేవర లో పాట విడుదలైంది, అదిరిపోయింది. నువ్వు ఎక్కడున్నా చల్లగా హాయిగా వుంది బాబాయ్', అని జూనియర్ ఎన్టీఆర్ కి శుభాకాంక్షలు చెప్పారు మనోజ్. అలాగే ఈరోజు 'కన్నప్ప' టీము కూడా టీజర్ లాంచ్ చేస్తున్నారని, తన అన్న విష్ణుకి, టీముకి విషెస్ తెలియచేసారు మనోజ్. సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి పుట్టినరోజు కూడా ఈరోజే, ఆయన్ని మిస్ అవుతున్నాం, అతని దీవెనలు ఉండాలి మనకి అని తన మాటలను ముగించారు మనోజ్.



# ఇక మరింత బిజీగా నటి రష్మిక

**వరుస సినిమాలతో దూసుకుపోతున్న కన్నడ బ్యూటీ**

ప్రస్తుతం రష్మిక మందన్నా క్రేజ్ ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. మిగతా హీరోయిన్స్ ఆమె దరిదాపుల్లో కూడా లేరు. ఒకటి కాదు రెండు కాదు.. ఆమె చేతిలో ప్రస్తుతం తొమ్మిది క్రేజీ సినిమాలు ఉన్నాయి. అందులో టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇలా ప్రతీ ఇండస్ట్రీలో సినిమాలు చేస్తూ మిగతా హీరోయిన్స్ కి గట్టి పోటీని ఇస్తోంది. రష్మిక చేస్తున్న మోస్ట్ వాంటెడ్ సినిమాల్లో పుష్ప ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నాడు. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తరువాత ధనుష్ ప్రధాన ప్రాత్రలో వస్తున్న కుబేర సినిమాలో నటిస్తోంది. తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో కింగ్ నాగార్జున కూడా కీ రోల్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో వస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రౌడీ హీరో విజయ్ దేవరకొండతో కూడా మరో సినిమా చేస్తోంది. దిల్ రాజు నిర్మాణంలో రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఇటీవలే లాంఛనంగా మొదలయింది. చిలసౌ ఫేమ్ దర్శకుడు రాహుల్ రవీంద్ర తెరకెక్కిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా చేస్తుంది రష్మిక. గీత ఆర్ట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతోంది. తమిళ దర్శకుడు సిబి చక్రవర్తి నేచురల్ స్టార్ నానితో ఓ సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో కూడా హీరోయిన్ గా రష్మికను ఫిక్స్ చేశారని సమాచారం. ఇక తమిళ్ విషయానికి వస్తే అక్కడ కూడా వరుస సినిమాలు చేస్తోంది రష్మిక.. అక్కడ ముందుగా సూర్య హీరోగా స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోయిన్ గా రష్మిక నటిస్తోందట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఇక శివ కార్తికేయన్ హీరోగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ చేస్తున్న సినిమాలో కూడా రశ్మికనే హీరోయిన్. ఇక హిందీలో కూడా రష్మిక బంపర్ ఆఫర్ కొట్టేసింది. ఇప్పటికే ఆమె హిందీలో చవా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా తరువాత బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సినిమా చేసే అవకాశం దక్కించుకుంది రష్మిక. సల్మాన్ ఖాన్ హీరోగా తమిళ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ సికిందర్ అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే అధికారికంగా మొదలైన ఈ సినిమాలో రశ్మికన్న ÷నైల్ చేశారట టీమ్. ఇలా వరుసగా సినిమాలు చేస్తూ.. మిగతా హీరోయిన్స్ టచ్ చేయలేని రేంజ్ లో ఉంది రష్మిక.

**మగబిడ్డకు జన్మనిచ్చిన యామీగౌతమి**
**వేదవిద్ పేరు పెట్టామంటూ ప్రకటన**



నటి యామీ గౌతమ్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని ఆమె భర్త ఆదిత్యాధార్ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఆ బాబుకు 'వేదవిద్' అని పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఆయన పోస్ట్‌కు నెటిజన్లు శుభాకాంక్షలతో కామెంట్లు చేస్తున్నారు. 'యామీ గౌతమ్ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అక్షయ తృతీయ లాంటి పర్వదినాన మాకు మగ బిడ్డ పుట్టాడు. మరొక అందమైన ప్రయాణాన్ని ప్రారంభించాం. అందరి ఆశీస్సులతో మా కుమారుడికి గొప్ప భవిష్యత్తు ఉండాలని కలలు కంటున్నాం. అతడు ఎన్నో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం. మా కుటుంబానికి అలాగే దేశానికి గర్వకారణమయ్యేలా ఎదగాలని ఆశిస్తున్నాం' అని పేర్కొన్నారు. అలాగే ఆస్పత్రిలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు చెప్పారు. యామీ-ఆదిత్య ధార్ 2021లో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. 'నువ్విలా'తో తెలుగు తెరకు పరిచయమైన యామీ గౌతమ్ పలు బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యారు. అదే సమయంలో 'గౌరవం', 'యుద్ధం', 'కొరియర్ బాయ్ కల్యాణ్' చిత్రాలతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించారు. ఇటీవల ఆమె నటించిన 'ఆర్టికల్ 370' ఈవెంట్‌లో తల్లికానున్నట్లు ప్రకటించారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com